



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 22, డిసెంబర్, 2025






## సంకల్పం ఉంటే విజయ సాధన తథ్యం....



- ప్రజా సేవలో రాజీ పడని యువ నాయకుడు
- యువత క్రీడల వైపు మళ్లించడంలో ఘనుడు
- నూతన మండలానికి తొలి యువజన అధ్యక్షుడు, పెద్దిరెడ్డి గూడెం నూతన ఉపసర్పంచ్‌గా ఎన్నికైన వేముల నరేష్....

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- విజయ సాధన కోసం సంకల్ప బలంతో మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించినప్పుడే భవిష్యత్తు సుందరంగా ఉంటుంది అలాంటి మొదటి ప్రయత్నంలోనే మండలానికి తొలి యువజన అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆత్మశైర్యంతో ప్రజా సేవకు మక్కువ పెరుగుతుంది. అలాంటి నాయకుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలానికి తొలి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా వేముల నరేష్ విజయం సాధించాడు.

వివరాలు 2 లో..




### నేడు కొలువుతీరునున్న కొత్త సర్పంచులు

**చింతకాని సూర్య మెజర్ న్యూస్ :** బిగ్రామాల్లో నూతన పాలకవర్గం కొలువుతీరడానికి ముహూర్తం కొన్ని గంటలు మాత్రమే ఉంది. ఈ రోజు గ్రామాల్లో కొత్త పాలకవర్గం అను నేను.... అంటూ ప్రమాణ స్వీకారం చేయనుంది. ఇప్పటికే గ్రామపంచాయతీలకు రంగులు వేసి తీర్చిదిద్దుతున్నారు. చింతకాని మండల వ్యాప్తంగా 26 మంది సర్పంచులు తోపాటు ఆయా గ్రామాలలో విజయం సాధించిన వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కొత్తపాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసే రోజే తొలి సమావేశం నిర్వహించనున్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తీర్మానాలు ఆమోదించనున్నారు.

2లో



## పాలకులు ప్రజలు కలిస్తేనే పట్టుకొమ్మలు..

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** బిపల్లెలు ప్రగతి పథంలో నడవాలంటే నిధులు ఎంత అవసరమో పాలకవర్గం కూడా అంతే ముఖ్యం.ఆర్థిక సంఘాల సాధారణ నిధుల తోడు స్వయం సమృద్ధిని సాధించుకుంటేనే గ్రామీణ అభివృద్ధి జరుగుతుంది. అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో పాలకవర్గ సూచనలు ఎంతో కీలకం. ప్రస్తుతం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో మంచి నాయకులను గుర్తించి పల్లె ప్రగతికి పాటుపడే వారికే ప్రజలు పట్టడం కట్టారని భావిద్దాం. ఓటు వేసి గెలిపించిన వారి ఆశలను వమ్ము చేయకుండా బాధ్యతల విలువలను గెలిచిన అభ్యర్థులు గుర్తించాలి.

2లో



## నగ.. దగా

### అశ్వారావుపేటలో పారదర్శకత లేని బంగారు అమ్మకాలు !

- వెండి విక్రయాల్లో నిబంధనల ఉల్లంఘనలు
- నాసిరకం వెండి మోసాల వెనుక నిజాలు

అశ్వారావుపేట, ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) : అశ్వారావుపేటపట్టణంలో బంగారం, వెండి వ్యాపారాలు వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, వాటి వెనుక జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనలు, వినియోగదారుల మోసాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పారదర్శకత లేని బంగారు అమ్మకాలు మరియు నాసిరకం వెండి విక్రయాలు అశ్వారావుపేట మార్కెట్ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

2లో



2లో

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3054 కేసులు పరిస్కారం

### పోలీస్ కమిషనర్

ఖమ్మం సూర్య క్రైమ్ న్యూస్ : జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 3054 కేసులు పరిష్కారమయ్యాయని, 63 సైబర్ క్రైమ్ కేసుల్లో 35 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

# పాలకులు ప్రజలు కలిస్తేనే పట్టుకొమ్మలు

మొదటి పేజీ తరువాయి

గ్రామ అభివృద్ధికి దోహదపడే పలు అంశాలపై దృష్టి సారించి వాటిని ఆచరణలో పెట్టేందుకు కంకణబద్ధులు కావాలని కోరుకుందాం. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలని నూతన సర్పంచులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇవి చేసి చూపించాలిఅందరికీ విద్య: బడి ఈడు పిల్లలందరూ బడికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. చదువు రాని వారికి కనీసం సంతకం కోసం పేరు రాసేల బస్సులపై బోర్డులను చదివేల విద్యను నేర్పించి అక్షరాస్యతను సాధించిన గ్రామంగా తీర్చిదిద్దాలి.సర్కారు బడికి భవనములు ఆటస్థలం పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ మరుగుదొడ్లు మూత్రశాల వంటి వసతులకల్పన దృష్టి సారించాలి.అందుబాటులోకి వైద్యంప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తున్న తరుణంలో గ్రామాల్లోనూ వైద్య సేవలు విస్తరించేలా పాలకవర్గం దృష్టి సారించాలి ఆరోగ్య ఉప కేంద్రాలలో సమయానికి ప్రాథమిక వైద్యం అందేలా చూడాలి. నీటినిలువకు ప్రాధాన్యంచెరువులు కుంటలు వాగు వంకల్లోంచి వృధాగా వెళ్లే నీరు ఎక్కడికి అక్కడ భూమిలోకి ఇంకెలా అడ్డు కట్టలు నిర్మించాలి ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఉండేలా చూడాలి.పర్యావరణ పరిరక్షణపాలకులు ప్రజలు సమిష్టిగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. వీధిలోని రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. వీటిపై కూడా....అంతర్గత మురుగు కాలువల నిర్మాణం ఎప్పటికప్పుడు వాటి పరిశుభ్రత పై చర్యలు ప్రజలకు రక్షిత మంచినీరు అందించడం పైపులను లీకేజీలను అరికట్టడం అంతర్గత మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మార్చడం డిజిటల్ గ్రంథాలయాలు అందుబాటులోకి తీసుకురావడం వీధిలైట్ల నిర్వహణ వంటి వాటిపై దృష్టి సారించాలి. గ్రామాభివృద్ధిలో పాలకుల తో పాటు ప్రజల బాధ్యత ముఖ్యమే అందుకు మనం సహకరిద్దాం. పంచాయతీలకు సంవత్సరానికి ఒకసారి ఇంటి పన్ను నల్ల పన్ను విధిగా చెల్లించి గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు భాగస్వాములు కావాలని ఆశిద్దాం.

# సంకల్పం ఉంటే విజయ సాధన తథ్యం...

మొదటి పేజీ తరువాయి



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు తానున్నానంటూ సేవా కార్యక్రమాలు చేయడంతో కూడా కీలక పాత్ర పోషించడంలో అతిశయోక్తి కాదు. మండల వ్యాప్తంగా ఉన్న యువతను చెడు మార్గాలకు దూరంగా ఉంచటంతో పాటు గ్రామీణ క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ప్రోత్సహించడం ఈయన నైజం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్విభజనలో భాగంగా 11/10/2016 నా అన్నపురెడ్డిపల్లి మండలం ఏర్పడింది. నూతన మండలానికి తొలి కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా ఓటింగ్ పద్ధతిలో 2024 డిసెంబర్లో ఎన్నికవ్వటం ఎంతో హర్షించదగ్గ విషయం. వేముల నరేష్ కు యువకులలో మంచి ఫాలోయింగ్ ఉండటం, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెన్నంటే ఉండటంతో విజయ సాధన సులువైంది. 2023 ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ గెలుపు కోసం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాలు నిర్వహించి అహర్నిశలు పాటుబడి ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపుకు ముఖ్య కారకుడయ్యారు. అప్పటినుండి మండల వ్యాప్తంగా ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసి, యువతకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ యువకులలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలోని ఒకటో వార్డు సభ్యుడిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ కుటుంబం గత మూడు అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను గెలుపొందడంలో ముఖ్య పాత్ర పోషించారు. వేముల నరేష్ కుటుంబం అంటే విన్నింగ్ కుటుంబం అని గ్రామంలో పేరుగాంచింది. వేముల నరేష్ ఏ పదవి లేనప్పుడే గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందించేవాడు, ఇప్పుడు ఉప సర్పంచ్ గా ప్రమాణం చేసిన నాటి నుండి గ్రామం అభివృద్ధి దూసుకుపోతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలోని దళిత- గిరిజన ప్రజల, యువకుల ఆత్మగౌరవ సమావేశాలు నిర్వహించి వారిలో ధైర్యాన్ని నింపారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా అధికారులతో మాట్లాడి రైతులకు అండగా నిలిచారు. ప్రజల ఇళ్లల్లో జరిగే శుభ- అశుభ కార్యక్రమాల్లో పాల్గొని వారికి తన వంతు కర్తవ్యం గా ఆర్థిక సహాయం అందిస్తాడు. వివిధ మతాలకు సంబంధించిన పర్వదినాల్లో పాల్గొంటూ వారిలో ఒకరిగా కలిసిపోయి ఘనంగా పండగలను నిర్వహించుకున్నారు. అలాగే దేవీ నవరాత్రులు, బతుకమ్మ సంబరాలు, అయ్యప్ప దీక్ష, ఉగాది, శ్రీరామనవమి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పర్వదినాల్లో కూడా తనకు చేతనేనంత వరకు అర్హులైన పేదవారికి చేయూతనిచ్చారు. గ్రామదేవతలుగా కొలుచుకుని బొడ్రాయి, ప్రతిష్టలు, ఆలయాలు ఎదుట నిలిపే ధ్వజస్తంభాలు ఏర్పాటు కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. మండలంలో గత పది సంవత్సరాల నుండి అర్హులైన పేదవాళ్లకు ఇల్లు నిర్మించడంలో గత ప్రభుత్వం విఫలమైతే, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లతో వారికి అండగా నిలిచి గూడు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాల్లో పారిశుధ్య, నీటి సమస్యలు ఆయన దృష్టికి వచ్చింది అంటే చాలు ఆ సమస్య పరిష్కారం అయ్యేవరకు అలుపెరగని విక్రమార్కుల్లా ఎమ్మెల్యే సహాయ సహకారాలతో పరిష్కరిస్తారు. -యువతను క్రీడల వైపు దృష్టి మళ్లించడంలో ఘనుడు.. గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడ వైపు దృష్టి మళ్లించేందుకు వీలుగా యువతకు క్రీడ సామగ్రి అందించి ప్రోత్సహించాడు. పలు క్రీడలకు సంబంధించిన టోర్నమెంట్ లను ఏర్పాటుచేసి వాళ్ళ ప్రతిభను వెలికి తీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతకు అందిస్తున్న ప్రోత్సాహాలు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి యువత ఆకర్షితులయ్యేలా మోటివేషన్ నిర్వహించడంలో మండల యువజన అధ్యక్షుడు సక్సెస్ అయ్యాడు. -పార్టీ బలోపేతమే ఆయన లక్ష్యం :- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు ప్రతి గడపకు అందించడం, కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమం ప్రచారం చేస్తూ పార్టీని బలోపేతం చేయటం, యువత చెడు మార్గాల వైపు చూడకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం సహాయ సహకారాలు అందించడం. యువతకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ, అన్ని వర్గాల ప్రజలకు ప్రజాసేవ చేయడం ఆయన లక్ష్యమన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3054 కేసులు పరిస్కారం: పోలీస్ కమిషనర్

మొదటి పేజీ తరువాయి

లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 3054 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -478, ఈ పెట్టి కేసులు -947, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 1629, సైబర్ కేసులు -63 పరిష్కరించడం ద్వారా 35,11,026/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ శ్రేణుల నిరసన కార్యక్రమాలు

## ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించే యత్నంపై అశ్వారావుపేట కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహం







**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించాలనే ఆలోచన చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మొత్తం వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ సభ్యుడు జారే ఆదినారాయణ ఆదేశాల ప్రకారం అశ్వారావుపేటలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే దిశగా అడుగులు వేస్తోందని వారు ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించాలనే ప్రయత్నం భారత దేశ స్వాతంత్ర్య సమరయోధులకు అవమానమని, ప్రజలు దీనికి తగిన ప్రతిస్పందన ఇస్తారని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం,చిన్నం శెట్టి సత్యనారాయణ,ఆకుల శ్రీను,మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగ.. దగా

మొదటి పేజీ తరువాయి

బంగారు అమ్మకాలపై ప్రభుత్వ నిబంధనలు వాస్తవ పరిస్థితి బిఐఎస్ హాల్‌మార్క్ తప్పనిసరి భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం:14, 18, 22 క్యారెట్ల బంగారు ఆభరణాల విక్రయంలో బిఐఎస్ హాల్‌మార్కింగ్ తప్పనిసరిప్రతి ఆభరణంపై ఈ మూడు అంశాలు ఉండాలిబిఐఎస్ లోగో శుద్ధత (పురిటి) కోడ్, జువెల్లర్ గుర్తింపు సంఖ్య (హెచ్ యూ ఐ డి) కానీ అశ్వారావుపేటలో చాలా దుకాణాల్లో ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. మాటల హామీలతో మోసం“ఇది పూర్తిగా హాల్‌మార్క్ ఉంది”,“బయట పరీక్ష చేయించాల్సిన అవసరం లేదు” అంటూ నోటి మాటలతోనే అమ్మకాలు జరుగుతున్నాయి. వినియోగదారుడు ప్రశ్నిస్తే బంగారం తీసుకోవద్దన్నట్టు ప్రవర్తించడం సర్వసాధారణంగా మారింది.

### బిల్లులు ఇవ్వని వ్యాపారం - చట్ట విరుద్ధమే - జీఎస్టీ నిబంధనలు

బంగారం, వెండి విక్రయాలపై కచ్చితమైన ట్యాక్స్ ఇన్వాయిస్ ఇవ్వాలిబరువు, ధర, జీఎస్టీ వివరాలు స్పష్టంగా ఉండాలి కానీ బిల్లుల్లేని అమ్మకాలుచేతిరాత స్లిప్‌లు జీఎస్టీ వివరాలు లేకుండా ధర నిర్ణయం ఇవి కేవలం వినియోగదారుల మోసమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలుగా భావించాల్సి ఉంది.

### వెండి అమ్మడానికి పాటించాల్సిన నిబంధనలు

వెండి అమ్మకాల్లో సైతం నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు స్థానిక వ్యాపారులు.వెండి శుద్ధత ప్రమాణాల ప్రకారం స్వచ్ఛమైన వెండి అంటే సాధారణంగా 92.5% (స్టెర్లింగ్ సిల్వర్ ) లేదా అంతకంటే ఎక్కువగా ఉండాలి.వెండి వస్తువులపై శుద్ధత వివరాలు వెల్లడించాల్సిన బాధ్యత వ్యాపారులదే కానీ అవేమీ పాటించరు ఇక్కడి వ్యాపారులు.తూకాలు మరియు కొలతల చట్టం నియమాల ప్రకారం డిజిటల్ తూక యంత్రాలు సరిగ్గా కేలిబ్రేట్ చేయాలి. వినియోగదారుడు ప్రత్యక్షంగా తూకం చూసే హక్కు కలిగి ఉండాలి కానీ ఇవి కూడా అమలు కాని పరిస్థితి నెలకొంది అశ్వారావుపేటలో.

### నాసిరకం వెండి అమ్మకాలు

అలాయ్ పేరుతో కల్తీ వెండిని దుకాణాల్లో అమ్మేస్తున్నారు.తామ్రం, నికెల్ కలిపిన వెండిని “ఇది అలాయ్‌నే ఇలా ఉంటేనే బలంగా ఉంటుంది” అంటూ నాసిరకం వెండిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు.పాత వెండి మార్పిడి విషయంలో సైతం మోసానికి పాల్పడుతున్నారు.పాత వెండి ఇచ్చినప్పుడు తక్కువ రేటు లెక్కించడం,అధిక వెయిటేజ్ కట్ చేయడం,నిజమైన బరువును దాచిపెట్టడం ఇవన్నీ వినియోగదారుడికి తెలియకుండానే జరుగుతున్న మోసాలే. -పర్యవేక్షణ లేకపోవడమే అసలు సమస్యఈ పరిస్థితులకు ప్రధాన కారణం తూకాలు మరియు కొలతల శాఖ తనిఖీలు లేకపోవడం,వినియోగదారుల పరిరక్షణ శాఖ మౌనం, బిఐఎస్ అధికారుల ఫీల్డ్ విజిట్లు జరగకపోవడం,ప్రజలు ఫిర్యాదు చేయడానికి సరైన అవగాహన లేకపోవడం కూడా వ్యాపారుల మోసాలకు పాల్పడానికి దోహదపడుతోంది.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్





**భద్రాచలం ఆర్‌సి సూర్య (మేజర్ న్యూస్) –** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటి ల్ అన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సహపడకుండా పట్టుదలతో ఆడి గెలిచే అంతవరకు ప్రయత్నం చేస్తే తప్పనిసరిగా విజయం సొంతం అవుతుందని క్రీడాకారులకు ఆయన సూచించారు.ఆదివారం భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భద్రాచలం ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో మూడోసారి నిర్వహిస్తున్న 7-ఏ-సైడ్ స్టేట్ లెవెల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవాలని సూచించారు. క్రీడాకారుడు బరిలో దిగేటప్పుడు గెలుస్తామనే ధీమాతో జట్టును సక్రమమైన పద్ధతిలో సలహాలు సూచనలు ఇచ్చుకుంటూ ఆట ఆడితే తప్పనిసరిగా విజయం సాధించవచ్చు అని, గెలిచిన జట్టు ఓడిన జట్టుకు ప్రశంసించి గెలవడానికి ప్రయత్నించాలని హితబోధ చేయాలని అన్నారు. అలాగే ఫుట్బాల్ క్రీడ మాత్రమే కాకుండా అన్ని క్రీడలలో మక్కువ పెంచుకొని ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధన చేయాలన్నారు.భద్రాచలంలోని ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ క్రీడలలో సాధన చేయడానికి మరియు జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేకంగా క్రీడలకు సంబంధించిన స్టేజి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా నిర్మాణానికి కృషి చేస్తానని, ఈనెల 26 నాడు జరిగే జిల్లా స్థాయి క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని అలాగే ఫుట్బాల్ క్రీడలు ప్రాచుర్యంలో రావడానికి భద్రాచలం క్లబ్ సభ్యులు యువకులను గుర్తించి వారికి ప్రతిరోజు ఫుట్బాల్ క్రీడలు ఆడిపించాలని అన్నారు. అనంతరం అండర్ 14 అశ్వాపురం ఫుట్బాల్ క్రీడలు ప్రారంభించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు.అనంతరం క్రీడాకారులకు ఫుట్బాల్ క్రీడా పరికరాల చెట్లను, క్రీడా దుస్తులను అందించారు.ఈ కార్యక్రమంలో చందు, సలీం, మన్మధ, రాజు, రామిరెడ్డి,జి ఎస్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





### పాల్గొన్న తెల్లం బాలరాజు

### భారీగా చేరుకున్న అభిమానులు

### షేక్ అజీమ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పళ్ళు పంపిణీ చేసిన డ్రైవర్స్ కాలనీ యూత్

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను అశ్వారావుపేటలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాజకీయాలకు లేదా స్థానిక రాజకీయాలకు నేరుగా సంబంధం లేకున్నా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇక్కడ ఉన్న అభిమానాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి. ఉదయం నుంచే అభిమానులు భారీగా చేరి, పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మ అనాధాశ్రమంలో వృద్ధులకు పళ్ళు పంపిణీ చేశారు. డ్రైవర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.“జన హృదయ నేత జై జగన్” అంటూ నినాదాలు మార్మోగాయి. అభిమానులు మాట్లాడుతూ “జగన్ గారు కేవలం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాత్రమే కాదు, ప్రజల మనసుల్లో నిలిచిన నాయకుడు. ఆయన ప్రజాహితానికి కట్టుబడి పనిచేశారు. అందుకే తెలంగాణలోని ప్రజల్లోకి కూడా ఆయనకు ఇంత ప్రేమ, అభిమానం ఏర్పడిందని పేర్కొన్నారు. పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ సమీపంలో బెనర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు.వేడుకలను చూసిన వారంతా ఆయన అభిమానం అశ్వారావుపేటలో ఎంత బలంగా ఉందో గుర్తిస్తూ విశేషంగా ప్రస్తావించారు. మొత్తం ప్రాంతం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.

# మానవత్వం చాటుకున్న చుంచుపల్లి గ్రామ సర్పంచ్..

### అనాధ మృతదేహానికి బంధువై అంతిమ సంస్కారాలు నిర్వహించిన.. వీరన్న



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** కన్నవారు.. కన్నీరు పెట్టేవారు.. ఎవరూ లేని.. ఓ అనాధ మృతదేహానికి. తానే పెద్దదిక్కై.. దగ్గరుండి అంతిమ సంస్కారాలు నిర్వహించి.. మానవత్వం చాటుకున్నాడు.గ్రామ ప్రజలు శభాష్ వీరన్న అని మెచ్చుకున్నారు.. పదవి అనేది అధికారం కోసం కాదు. ఆపదలో ఉన్నవారిని.. ఆదుకోవడం కోసం అని నిరూపించాడు.చుంచుపల్లి (తండ) గ్రామ నూతన సర్పంచ్ వంకుడోతు వీరన్న. వివరాల్లోకెళ్తే... మండలంలోని చుంచుపల్లి తండ గ్రామానికి చెందిన బానోతు బాలకృష్ణ అనే వ్యక్తి గత రెండు మూడు రోజుల క్రితం, పురుగుల మందు త్రాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రభుత్వ దవాఖానాలో చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు ఆదివారం మరణించాడు. మృతుడు బాలకృష్ణకు తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు ఎవరూ లేకపోవడంతో, అతడు అనాధ అని గుర్తించిన సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్థానిక నూతన సర్పంచ్ వీరన్న కు సమాచారం అందించారు.విషయం తెలిసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా, సర్పంచ్ వీరన్న, గ్రామస్తులతో కలిసి ఆసుపత్రికి చేరుకున్నారు. గ్రామ ప్రథమ పౌరుడిగా బాధ్యత తీసుకున్న వీరన్న చలించిపోయారు. అతనికి ఎవరూ లేకపోవచ్చు, కానీ ఈ ఊరి బిడ్డగా అతనికి అంతిమ వీడ్కోలు పలకడం నా బాధ్యత అని భావించారు.వెంటనే తన సొంత ఖర్చులతో, గిరిజన ఆచారాల ప్రకారం దహన సంస్కారాలకు కావాల్సిన ఏర్పాట్లన్నీ దగ్గరుండి చూసుకున్నారు. మృతదేహాన్ని గౌరవప్రదంగా తరలించి, సాంప్రదాయ బద్ధంగా అంతిమ క్రియలను పూర్తి చేశారు. ఒక అనాధ శవానికి సొంత మనిషిలా మారి అంత్యక్రియలు చేసిన సర్పంచ్ వీరన్న మానవతా దృక్పథాన్ని చూసి చుంచుపల్లి గ్రామస్తులు, అధికారులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడమే నిజమైన నాయకత్వం. బానోతు బాలకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.ఎన్నికైన కొద్ది రోజుల్లోనే ఇలాంటి సేవా కార్యక్రమంతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న సర్పంచ్ వీరన్న ప్రజలు అభినందించారు.

# చికెన్ కటింగ్ మిషన్‌ను ప్రారంభించిన మహమ్మద్ అబ్దుల్ గౌస్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** నూతన టెక్నాలజీతో తమిళనాడులోని కోయంబత్తూరులో తయారైన చికెన్ కటింగ్ మిషన్‌ను స్థానిక బిస్మిల్లా చికెన్ షాపులో చికెన్ షాప్ యజమాని షేక్ మొహమ్మద్ అబ్దుల్ గౌస్ రజియా దంపతులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గౌస్ మాట్లాడుతూ అదు నూతన టెక్నాలజీతో తయారైన చికెన్ కటింగ్ మిషన్ ను తెలంగాణ ఆంధ్ర తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా దమ్మపేటలోనే ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ క్రమంలోనే మేన్ పవర్ ను తగ్గించి అధిక మొత్తంలో చికెన్ కట్ చేసి సమయానికి అందించడం జరుగుతుందని తెలిపారు. చికెన్ కొనుగోలు చేసే కస్టమర్లకు అధిక సమయం తీసుకోకుండా అతి తక్కువ సమయంలోనే ఎన్ని క్వింటాలైనా చికెన్ ను తగు సమయంలో అందించడం జరుగుతుందని ఈ దిశలోనే కస్టమర్ల శ్రేయస్సు కోసం బిస్మిల్లా చికెన్ షాప్ నుండి ఇంకొక అడుగు ముందుకు వేసి అతి తక్కువ సమయంలోనే చికెన్ ను కస్టమర్లకు అందించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం షేక్ అబ్దుల్ గౌస్ రజియా దంపతులు కోరారు.

# ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సు విజయవంతం

### ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర 5వ సదస్సును విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,న్యాయవాది భానుప్రియ కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం కొత్తగూడెం కోర్టు లైబ్రరీ హాల్ లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదుల సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లాలోని న్యాయమూర్తులు, 33జిల్లాల న్యాయవాదులు వందలాదిగా హాజరై సదస్సును జయప్రదం చేశారని,సదస్సు నిర్వహించుటకు సహకరించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణకు, న్యాయవాదులకు,మీడియా ప్రతినిధులకు ధ్యాన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని, అసలు అంబేద్కర్ ఏం చెప్పాడు ? ఆయన దేశానికి ఏం చేశాడు ? నేటి పాలకులు ఏం చేస్తున్నారు అని నేటితరం యువత చర్చించుకోవాల్సిన అవసరం ఉందని,అంబేద్కర్ అనగానే రాజ్యాంగం రాశాడు. రిజర్వేషన్లు ఇచ్చాడనే ఒక పరిమిత అర్థంలో చూస్తున్నారని అలా కాకుండా అంబేద్కర్ అంటరానితనం, కులవివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి రాజ్యాంగ పుస్తకాలు అందించాలని నిర్దేశించుకున్నామని త్వరలో ఈకార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదులు గోపికృష్ణ, యెర్రా కామేష్, సాదిక్ పాషా, అంబటి రమేష్, మారపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరి, తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలోని చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు ప్రత్సాహకంగా అసోసియేషన్ అధ్యక్షులు పోతినేని శ్రీరామ వెంకటరావు ఒక్కొక్కరికి రూ 10 వేలు చొప్పున ఐదుగురు విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గడ్డిపాటి సత్యం, వజ్జా శ్రీనివాసరావు, ఎర్రా వసంతరావు, అల్లాడ రమాదేవి, కొంకా శ్రీనివాసరావు, పెనికలపాటి కృష్ణయ్య, తెనికిలపాటి హరి నాయుడు, పారుపల్లి రజిని, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



ఇల్లందు ఆర్‌సి, సూర్య(మేజర్‌న్యూస్) –కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలలో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోరం మాట్లాడుతూ దేశాన్ని అన్నిరంగాలలో,అభివృద్ధి పథంలో నడిపిన పార్టీ దేశంలో వలసలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి పని కల్పించాలనీ మహాత్మా గాంధీ పేరిట ఉపాధి హామి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందనీ, దేశం కోసం పరితపించిన మహాత్ముని పేరు మార్చటం బిజేపి నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు.దేశంలో ఉన్న సంపద అంతా కొంత మంది వ్యక్తులకే బిజెపి ప్రభుత్వం కట్టబెట్టాలని చూస్తుందనీ, దేశాన్ని బిజెపి నుండి కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు కార్యదక్షులై పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్నిఇల్లందు మండలం గోవింద్ సెంటర్లో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి. దానియల్ అధ్యక్షతన నిర్వహించగా ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, జిల్లా ముస్లిం మైనారిటీ విభాగ కార్యదర్శి ఎండి ఇబ్రహీం,మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, టౌన్ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం,చిల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, జాఫర్, ఎట్టి హరిక్రిష్ణ,బండి ఆనంద్, జగన్నాథం, పింగళి నరేష్, వచ్చా వెంకటేశ్వరావు,మహిళ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం ఐటీడీ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్..**



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## కొల్లి లాజర్ చిత్రపటానికి నివాళులర్పించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధికి చెందిన కొల్లి రవికిరణ్ తండ్రి, స్వర్గీయ కొల్లి లాజర్ చిత్రపటానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం అశ్వారావుపేటలోని వారి నివాసంలో నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారి దుఃఖంలో భాగమవుతూ ధైర్యం చెప్పారు. అనంతరం రవికిరణ్ తో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ధైర్యం చెప్పారు.కుటుంబం త్వరగా ఈ మానసిక వేదన నుంచి బయటపడాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొల్లి లాజర్ సాధుస్వభావం కలిగిన, విలువలతో నడిచే వ్యక్తి. అలాంటి తండ్రి ఆశయాలే నేడు రవికిరణ్ నీ ముందుకు నడిపిస్తున్నాయి" అని తెలిపారు.లాజర్ కుటుంబానికి దేవుడు వారికి ధైర్యం ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కారులో చెలరేగిన మంటలు.. క్షణాల్లో కాలిబూడిదైన వైనం..

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు లకావత్ కిషన్ తన భార్య లక్ష్మితో కలిసి తన కారులో దోర్నకల్ మండలం గోవింద్ రాలలో జరిగే ఇరుముడి కార్యక్రమానికి ఆదివారం బయలుదేరాడు. టేకులపల్లి – కొత్తగూడెం జాతీయ రహదారిలోని కారు కొండ క్రాస్ రోడ్డు తర్వాత బ్రిడ్జి దాటగానే ఏసీలో పొగలు రావడం గమనించి కారు ఆపి దిగిపోయారు. అకస్మాత్తుగా మంటలు అంటుకొని కారు క్షణాల్లోనే ఆ మంటల్లో దగ్ధమైంది. తర్వాత ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పి వేసినప్పటికీ అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. బాధితుల టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – క్రీడాకారులు సాధించిన పతకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహీధర్‌లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కృష్ణను సన్మానించిన ఆదివాసి టీచర్స్



భద్రాచలం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణను ఆదివారంఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆయన నివాస గృహంలో పుష్ప గుచ్ఛం అందించి శాల్వతో సన్మానించారు.ఈ సందర్భంగా భద్రాచలం పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని, ప్రతి కాలనీ ఉన్న డ్రైనేజీ, మిషన్ భగీరథ, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, రాష్ట్ర నాయకులు సోయం హనుమంతరావు, కల్లూరి బొర్రయ్య, కొమరం నాగయ్య, మర్మం వరలక్ష్మీ దేవి (ఏటిఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి), తోలెం సుజాత (ఏటిఏ జిల్లా మహిళా కార్యదర్శి),కొర్స చిట్టిబాబు,సోడి రాంబాబు, మెస్సు వసంతం, వాసం ఆదినారాయణ, రేసు వెంకటేశ్వర్లు,కలం సత్యనారాయణ, పూసం బాపనయ్య,గుండి చలపతి,కుంజా రవికుమార్ , మర్మం బాలకృష్ణ, లో.సీతరామమ్మ, సత్యవతి, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో స్వీయ రక్షణకై కరాటే కుంగ్-ఫూ క్రీడలు నేర్చుకోవాలి

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – ఆపదల సమయంలో తమని తాము రక్షించుకోవడానికి స్వీయ రక్షణ కరాటే క్రీడలను నేర్చుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచకు చెందిన ప్రముఖ క్రీడాకారుడు ధంసలిపురి వెంకట్ విజయకుమారి ల జ్ఞాపకార్థం ప్రణీత్ కరాటే అకాడమీ ల ఆధ్వర్యంలో తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి జూనియర్ కరాటే,కుంగ్-ఫూ క్రీడా పోటీలను నిర్వహించారు. ఆదివారం పాల్వంచలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొత్వాల పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ స్వీయ రక్షణల కోసమే కరాటే వంటి క్రీడలు తమ పిల్లలకు తల్లిదండ్రులు నేర్పించాలన్నారు.విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యంతో అంతర్జాతీయ ఖ్యాతి పొందాలని కొత్వాల అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కొత్వాల ను శాలువా మోమెంటులతో సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో నిర్వాహకుడు తడికమల్ల ప్రణీత్, జిల్లా క్రీడాధికారి పరంధామరెడ్డి,కేటీపీఎస్ ఎస్పిఎఫ్ ఆర్ఐ రామారావు,పట్టణ పోలీస్ ఎస్ఐ కళ్యాణి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ వి నరేష్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్‌రావు, సింధు తపస్వి, డి వెంకట్ కుమార్తె భోగిని సౌమ్య, అల్లుడు భోగిని శ్రీను,కుమారులు దంసలపూరి చైతన్య, దంసలపూరి సాయి కృష్ణ,లతో పాటు బందెల అన్వేష్,కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న గౌడ్, బద్ది కిషోర్,కాపర్తి వెంకటాచారి,చాంద్ పాషా, కట్ల సోమయ్య, కటుకూరి శేఖర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు.. నిరుపేదలకు దేవాలయం...



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో గత కొద్ది సంవత్సరాలుగా చదివి గత సంవత్సరం సింగరేణిలో ఉద్యోగం సాధించిన భూక్య రవి ప్రస్తుతం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా వర్క్ చేయుచున్నారు. వారికి ఇటీవల వెలువడిన గ్రూప్ 3 ఫలితాలలో సీనియర్ ఆడిటర్ గా సెలెక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి గ్రంథపాలకురాలు జి మణిమృదులకు శుభాకాంక్షలు తెలిపారు. రవి మాట్లాడుతూ గ్రంథాలయం తనకి జీవితాన్ని ఇచ్చిందని గత నాలుగు సంవత్సరాలుగా కష్టపడి చదువుతూ సింగరేణిలో జాబు సంపాదించాను. అది ఆదర్శంగా తీసుకొని పార్ట్ టైం లో గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం సాధించానని నాలాంటి నిరుపేదలకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని చేసిన సేవను మరువలేనని తెలిపారు.

# ఉపాధి హామీ పథక మార్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) –** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 'వీబీఉజీ రామ్ జీ'గా మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం నాయకత్వంలో ఈ నిరసన చేపట్టగా, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మానవహారాన్ని ఏర్పాటు చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ పేరు దేశంలోని పేదలు, గ్రామీణ కార్మికులకు ఆశాభరోసాగా నిలిచిందని, అటువంటి పథకానికి పేరు మార్చడం గాంధీజీ ఆశయాలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు పేరం వెంకటేశ్వర్లు, కంది సుబ్బారెడ్డి పేర్కొన్నారు.ఉపాధి హామీ చట్టం వల్ల కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక భద్రత లభించిందని, ఆ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను సహించబోమని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలపై కత్తి పెట్టి, పేర్లు మార్చడం ద్వారా బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ఉపాధి హామీ పథకంలో పనిదినాలు, నిధులు పెంచాల్సిన అవసరం ఉన్న సమయంలో, పేరు మార్పుతో ప్రజల దృష్టిని మళ్లించాలనుకుంటోందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం, వలసలు పెరుగుతున్న వేళ ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు "మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని అంగీకరించం", "ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా ముగిసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీతోనే ప్రశాంత జీవితం

### ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సూరి రెడ్డి




**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో మెజిస్ట్రేట్ కె. సూరి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షణిక ఆవేశంలో చేసిన చిన్న పొరపాట్లు జీవితాన్ని నాశనం చేసే స్థాయికి దారి తీస్తాయని, అలాంటి సందర్భాల్లో రాజీ మార్గం ఎంచుకుంటే ప్రశాంత జీవితం సాధ్యమవుతుందన్నారు. రాజీ ద్వారా వివాదాలు పరిష్కారమైతే కక్షలు తగ్గి, సమాజంలో స్నేహభావ వాతావరణం పెంపొందుతుందని పేర్కొన్నారు.రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరగకుండా స్నేహపూర్వకంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.నేరం తెలిసి చేసినా,తెలియక చేసినా నేరమేనని,ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడరాదని హెచ్చరించారు.అలాగే డొమెస్టిక్ వైలెన్స్,మనోవర్తి చట్టాలు,తెలియకుండా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది అంకం సర్వేశ్వరరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులు వేగంగా, ఖర్చు లేకుండా పరిష్కారం అవుతాయన్నారు. కొన్ని వివాదాలు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండానే ప్రీ లిటిగేషన్ కేసులుగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.లోక్ అదాలత్ ఇచ్చే అవార్డుపై అప్పీల్‌కు అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

### జాతీయ లోక్ అదాలత్‌లో 1,177 కేసుల పరిష్కారం..

రూ.1.57 లక్షల జరిమానా వసూలు.. మణుగూరు కోర్టులో ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 1,177 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో 16 పోలీస్ కేసులు, రెండు చెక్‌బౌన్స్ కేసులు, రెండు మనోవర్తి కేసులు, ఒక గృహహింస కేసులో కక్షిదారులు రాజీపడ్డారు. పోలీసులు నమోదు చేసిన 34 కేసులు, ఎక్సైజ్ పోలీసులు నమోదు చేసిన 15 కేసుల్లో ముద్దాయిలు నేరం అంగీకరించి జరిమానాలు చెల్లించారు. అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం పోలీస్ స్టేషన్లకు సంబంధించిన పెట్టి,ఈ–పెట్టీ కేసులలోనూ ముద్దాయిలు నేరం అంగీకరించి జరిమానా చెల్లించారు. మొత్తంగా రూ.1,57,200 జరిమానా కోర్టుకు చెల్లించారు.కేసులు పరిష్కారమైన ముద్దాయిలను ఇకపై ఇలాంటి పొరపాట్లు చేయవద్దని మెజిస్ట్రేట్ సూరి రెడ్డి మందలిస్తూ కేసులను కొట్టివేశారు.రాజీ పడిన కేసులలో కక్షిదారులకు లోక్ అదాలత్ అవార్డు కాపీలను అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు చిర్రా సరస్వతి, కె. విజయరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పోశం భాస్కర్, రుద్ర వెంకట్, ఈ. రాము, రమేష్ బాబు, బెంచ్ క్లర్క్ సామ్రాజ్యం శ్రీకర్, కోర్టు కానిస్టేబుళ్లు బుచ్చిబాబు,శ్రీనివాస్,బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల పేర్లు మార్చితే ప్రజల ఆకలి తీరదు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పేదల హక్కులపై బిజెపి దాడి ఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు అంగీకరించం అంటూ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తూ పేరు మార్చి వి బి జి ఆర్ ఏ ఎంజి అని పేరుతో నామకరణం చేసి కొత్త బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంట్లో ఆమోదించడంపై వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవపురం సర్పంచ్ అభ్యర్థి రామనరసయ్య,మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య మాట్లాడుతూ... గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించిన ఎన్ఆర్ఈజీఎస్ సంక్షేమ పథకం పేరును రాజకీయ స్వార్థం కోసం మార్చడంపై బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకిస్తూ మండల వ్యాప్తంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. జాతిపిత ఆయన మహాత్మా గాంధీ పేరు తొలగింపు అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేయడం దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సంక్షేమ పథకాన్ని కించపరిచే ప్రయత్నం చేయడంపై అది ప్రజా వ్యతిరేక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నూతన సర్పంచులు వాసం సుస్మిత, సుతారి రమాదేవి, వెంకటేశ్వర్లు,మోకాళ్ల శేఖర్, మూడో వార్డు మెంబర్ నాగేంద్ర,పర్వీన్,మంగ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అతహర్, మర్కోడు ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, మండల నాయకులు సుతారి కృష్ణ,పూనెం నరేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నులక తాటి శ్రీను యూత్ నాయకులు కంచర్ల సంతోష్, కీసరి అశోక్,లాలు వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో వర్గ పోరా....?

### వేర్వేరుగా నాయకుల నిరసన కార్యక్రమాలు..

### అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ నాయకుల్లో మాత్రం ఉత్సాహం కనబడట్లేదు, పైగా వీలైనప్పుడల్లా తమ అసంతృప్తిని అసహనాన్ని వెళ్ళగక్కుతునే నేతలు ఏమాత్రం వెనుకారాటం లేదు దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరికివారు ఆదిపత్య పోరు చూపించడంతో పలు గ్రామపంచాయతీలు కాంగ్రెస్ కోల్పోయింది. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడంతో, కాంగ్రెస్ ప్రభుత్వం నిరసన తెలపాలని పిలుపునివ్వడంతో ఆదివారం కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని ఇద్దరు నాయకులు వేరే వేరే గా చేయడంతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గతం గా ఉన్న వర్గ పోరు బహిర్గతం అయింది. రాష్ట్ర మంత్రి అనుచరుడుగా ఉంటున్న నాయకుడు ప్రధాన సెంటర్లో. బిఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు వనమా గాంధీ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన తెలుపడంతో కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ఒకే కార్యక్రమాన్ని ఇద్దరు నాయకులు వేరువేరుగా చేయడంతో కాంగ్రెస్ అభిమాన నాయకులు ఎటు వెళ్ళాలో తెలియక తికమాక పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇద్దరు నాయకులతో చర్చలు జరిపి పార్టీని ఒక తాటిపైకి తీసుకురావాల్సింది పోయి, ఒక వైపు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, సుదీర్ఘం కాలంగా అంటిపెట్టుకున్న వారికి కాకుండా ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికి ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అసంతృప్తి పాలవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇరు నాయకుల మధ్య సంధి కుదరచడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని, అందువల్లనే మండల కేంద్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ ఓటమిని మూట కట్టుకుందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇద్దరు నాయకులను సమన్వయం చేయకపోతే మండలంలో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ముస్తాబైన గ్రామపంచాయతీ కార్యాలయాలు....

### నేడే నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ నెంబర్లు ఈనెల 22 సోమవారం బాధ్యతలు స్వీకరించుకోవడానికి పంచాయితీ రాజ్ అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పలు పంచాయతీ కార్యాలయాలను సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయాన్ని నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి రంగులు, నూతన బోర్డు, మామిడి/ అరటి తోరణాలు, రంగురంగుల విద్యుత్ కాంతులు, ప్రజలు ప్రమాణస్వీకారాన్ని వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లను నూతన పాలకవర్గం పర్యవేక్షణలో జరుగుతుంది. గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మించి సుమారు 25 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు రంగులు వేయలేదని నూతన పాలకవర్గం రంగులు వేస్తూ ప్రమాణ స్వీకారాన్ని పండగ వాతావరణంలా తీర్చిదిద్దడంతో, గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యాలయంతో మొదలైందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఇరుముడితో శబరిమలకు పయనం అయిన అయ్యప్ప స్వాములు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో 41 రోజులపాటు కఠిన దీక్ష చేపట్టిన అయ్యప్ప దీక్షా పరులు ఆదివారం ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో తౌడోజు సురేష్ గురుస్వామి ఆధ్వర్యంలో హెూమం, అయ్యప్పకు అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. మండల కేంద్రంలో నగర సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గడ్డం నారాయణ, గుండెబోయిన నాగరాజు, తవిడిశెట్టి నవీన్, మొక్క సంతోష్, మొక్క వెంకన్న, నరేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఆర్థిక సంస్కరణలు సమతుల్యత




**ప్రాధాన్యతలపై చర్చాజనిత నిర్ణయాలు**

**ఉత్పత్తి వ్యయం తగ్గింపు లక్ష్యం హర్షణీయం**

**నిధుల మళ్లింపు సంప్రదాయ వేడుకలపై 'పొదుపు'పై భిన్నాభిప్రాయాలు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** దేశీయ బొగ్గు ఉత్పత్తి రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రస్తుతం వ్యూహాత్మక మార్పుల దిశగా అడుగులు వేస్తోంది. సంస్థ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు నూతన యాజమాన్యం చేపట్టిన 'పొదుపు' చర్యలు ఒకవైపు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, నిధుల కేటాయింపులో ప్రాధాన్యతల విషయంలో వ్యక్తమవుతున్న వైరుధ్యాలు పరిశ్రమ వర్గాల్లో, కార్మిక లోకంలో చర్చకు దారితీస్తున్నాయి.

**కేంద్ర మార్గదర్శకాలు - యాజమాన్య కార్యాచరణ**

ఇటీవల కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో సింగరేణి పనితీరుపై కొన్ని కీలక పరిశీలనలు వెలువడ్డాయి. ప్రధానంగా అధిక ఉత్పత్తి వ్యయం బొగ్గు ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరగడం వల్ల మార్కెట్‌లో పోటీతత్వం తగ్గుతోందని కేంద్రం హెచ్చరించిందని తెలుస్తోంది.

**కోర్ యాక్టివిటీపై దృష్టి:**

అంతర్జాతీయ విస్తరణ వంటి ప్రచార అంశాల కంటే, స్థానిక బొగ్గు క్షేత్రాల అభివృద్ధి, నాణ్యత మెరుగుదలపై దృష్టి పెట్టాలని సూచించిందని యాజమాన్య వర్గాల ద్వారా తెలుస్తోంది. అనవసర వ్యయాల నియంత్రణ, అనుత్పాదక వ్యయాలను తగ్గించి, సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిర్దేశించిందని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

**పొదుపు' చర్యలు - వివాదాస్పద నిర్ణయాలు**

కేంద్రం సూచనల మేరకు కొత్త యాజమాన్యం పొదుపు చర్యలను ప్రారంభించిందని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇందులో భాగంగా 'సింగరేణి ఆవిర్భావ దినోత్సవ' వేడుకల బడ్జెట్‌ను రూ. 47 లక్షల నుండి రూ. 8 లక్షలకు కుదించడం జరిగింది. అయితే, ఈ నిర్ణయంపై కార్మిక సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధానంగా టీబీజీకేఎస్ యూనియన్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపిస్తున్నారు. సింగరేణి ఆవిర్భావ వేడుక అనేది సంస్థ యొక్క వారసత్వానికి, కార్మికుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఇక్కడ పొదుపు ప్రదర్శించడం తగదని వారు అభిప్రాయపడుతున్నారు.

**నిధుల మళ్లింపుపై విమర్శలు**

ఒకవైపు అంతర్గత వేడుకలకు నిధులు తగ్గిస్తున్న యాజమాన్యం, మరోవైపు సంస్థాకృత లక్ష్యాలకు సంబంధం లేని కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు వెచ్చించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్రీడా ఈవెంట్లకు భారీ కేటాయింపులు చేయడం పట్ల కార్మిక వర్గం, రాజకీయ పక్షాలు పెదవి విడుస్తున్నాయి. సంస్థ కార్యకలాపాలకు ఏమాత్రం సంబంధం లేని హైదరాబాదులో జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ వంటి ఈవెంట్లకు రూ. 10 కోట్లు కేటాయించడం, అలాగే బొగ్గు గని ప్రాంతాలు కాని చోట్ల జాబ్ మేళాల నిర్వహణకు సంస్థ నిధులను మళ్లించడంపై బీజేపీ,ఇతర కార్మిక సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఆర్థిక క్రమశిక్షణపై ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పది కోట్ల రూపాయల వంటి భారీ మొత్తాన్ని ఇతర అవసరాలకు వెచ్చిస్తూ, కేవలం లక్షల రూపాయల బడ్జెట్ ఉండే ఆవిర్భావ వేడుకలపై పొదుపును అమలు చేయడం వైరుధ్యంగా ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. వ్యూహాత్మక ప్రాధాన్యతలు, బకాయిల వసూలు సింగరేణి మనుగడకు అత్యంత కీలకమైన అంశం బకాయిల వసూలు. తెలంగాణ విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన సుమారు రూ. 47,000 కోట్ల బకాయిలపై యాజమాన్యం గట్టిగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జాతీయ కార్మిక సంఘాల నాయకులతోపాటు విప్లవ కార్మిక సంఘాల నాయకులు కూడా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నిధులు వసూలైతే సంస్థకు ఇతర రుణాల అవసరం ఉండదని తెలుస్తోంది. అలాగే, గ్లోబల్ ఎక్స్‌పాన్షన్ కంటే ముందు గోదావరి లోయలోని బొగ్గు బ్లాకులను దక్కించుకోవడమే సింగరేణి తక్షణ కర్తవ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సింగరేణి సంస్థను లాభదాయక మార్గంలోకి మళ్లించాలన్న యాజమాన్య సంకల్పం ప్రశంసనీయం. అయితే, ఈ ప్రక్రియలో కార్మికుల సెంటిమెంట్‌ను గౌరవిస్తూనే, నిధుల వినియోగంలో పారదర్శకత, హేతుబద్ధతను పాటించాల్సి న అవసరం ఎంతైనా ఉందంటున్నారు. ప్రచార ఆర్భాటాలకు స్వస్తి పలికి, సంస్థ ప్రధాన కార్యకలాపాలకే (కోర్ యాక్టివిటీ) నిధులను వెచ్చించినప్పుడే సింగరేణి సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సెయింట్ మేరీ స్కూల్లో ప్లాటినం జూబ్లీ వేడుకలు

**ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్**

**విశిష్ట అతిథిగా రెవరెండ్ ఫాదర్ అమృతరాజ్**




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల సెయింట్ మేరీస్ బాలికలు ఉన్నత పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగాయి. సింగరేణి పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం పట్టణంలో 1950లో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాల నెలకొల్పారు. 2025 సంవత్సరానికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల భవనం అంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు బాల బాలికల కోలాహలంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమానికి హెచ్ఎం కరస్పాండెంట్ సిస్టర్ రూబీ జాకబ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా రెవరెండ్ ఫాదర్ అమృత్ రాజ్ ప్రొవెన్షనల్ సుపీరియర్ కార్మిలేట్ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల బాధ్యులు హాజరయ్యారు ప్రత్యేక అతిథులుగా పూర్వ విద్యార్థులు శ్రీమతి బీసులోచనారాణి ప్రిన్సిపల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ టేకులపల్లి , ప్రియా గజ్జర్ డైరెక్టర్ సీఈఓ ఆర్ బి సి సెండ్ మేరీ స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో తన అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెండ్ మేరీస్ స్కూలు సిస్టర్స్ ఆఫ్ చారిటీ వారి యొక్క నినాదం ప్రేమ,సేవ ఈ గొప్ప నినాదంతో ప్రేమ, సేవ ఆశయ సాధనలో ఎన్నో ఏళ్లుగా శ్రమపడి ఈ స్థాయికి చేరుకున్నారు పాఠశాల నినాదం అంటే ఒక పాఠశాల ప్రధాన విలువలు, లక్ష్యం, మార్గదర్శక సూత్రాలను విద్యార్థులు, సిబ్బంది, మరియు తల్లిదండ్రులను ప్రేరేపించి, సంస్థ ఆశయాలను సాధించడానికి ఎంతో కృషి చేశారు. మీరు నమ్మండి, విజయం సాధించండి' మీలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోండి. మీ ఆత్మస్థైర్యం పాఠశాల సంస్కృతిని ప్రతిబింబిస్తుంది, బావి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుంది మరియు వారు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి తోడ్పడుతుంది అని ఉద్బోధించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ అమృతరాజు మాట్లాడుతూ భర్తలోమై స్థాపించిన సిస్టర్ ఆఫ్ చారిటీ వారి సేవ నిరతిని మటకన్యలు కఠోర దీక్ష దక్షతతో క్రీస్తు యొక్క ప్రేమలో తమ సహోదరుని ప్రేమించడం సేవ చేయడం పరమావధిగా భావించారు. అందులో భాగంగా ఈ విద్యాసంస్థలు స్థాపించి అనేక ఏళ్లుగా బాలికలను తీర్చిదిద్దడానికి కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారి బాలబాలికలు తమ ఆటపాటలతో అలరించారు హైస్కూల్ బాలికలు సెండ్ మేరీ స్కూల్ ప్రస్థానం 1950 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు నృత్య రూపకంగా ప్రదర్శించగా ఆహుతులని ఆకట్టుకుంది. ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు బాల బాలికలకు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. చివరగా సిస్టర్ రూబీ మాట్లాడుతూ అతిథులకు ఆహ్వానితులకు ఉపాధ్యాయులకు సిబ్బందికి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికల్లో గెలుపోటములు సహజం

**నాయకుల పై వ్యక్తిగత దూషణలు తగవు:ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**పాపకొల్లు నాయకులు తమ విమర్శలను బేషరత్తుగా వెనక్కి తీసుకోవాలి**

**సర్పంచ్ లుగా ఇద్దరు,ముగ్గురు నేతలు పోటీచేయడంతో సమస్య**

**సమిష్టిగా మండల అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే సూచన**

**ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వ పథకాలు,ప్రజాసంక్షేమం ఆగలేదు**

**నూతనంగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేయనున్న సర్పంచ్ లకు శుభాకాంక్షలు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** ఎన్నికల్లో గెలుపోటములు సహజమని వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత 17న మూడవ విడతలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు ఈ నెల 19 శుక్రవారం రోజున నిర్వహించిన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో పాపకొల్లు గ్రామ పంచాయితీ పరిధిలోని కొందరు కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి తమను ఓటమిపాలు చేయడానికి ప్రయత్నించాడని,అతని సమక్షంలో తాము సన్మానం చేయించుకోవడానికి,పార్టీకి పని చేయడానికి సిద్ధంగా లేమని తన సమక్షంలో వ్యక్తిగతంగా దూషించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. పాపకొల్లు కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలను బేశరత్తుగా వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘాటుగా హెచ్చరించారు. ఒకే గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఇద్దరు ముగ్గురు పోటీ చేయడంతో ఈ సమస్య నెలకొందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జరిగిన సర్పంచ్ ఎన్నికలు పార్టీల గుర్తుతో జరిగినవి కాదని ఆవిషయం నాయకులు గమనించారని తెలిపారు. నాయకుల మధ్య పరస్పర వ్యక్తిగతలు విమర్శలు మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విభేదాలను వీడి జూలూరుపాడు మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సూచనలు మేరకు పార్టీ కోసం పనిచేసే నాయకులను గుర్తించి వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని,ఆయన నాయకత్వంలో వైరా నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని రాందాస్ నాయక్ పేర్కొన్నారు. తమ అధికారం సాధించిన నాటి నుండే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిర్విరామంగా అమలు చేస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా రాష్ట్రంలో ప్రజా సంక్షేమం ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ప్రజలు స్థానిక పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి అండగా నిలిచారని, జూలూరుపాడు మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలకు గాను 23 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో 20 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోవడం సంతోషకరమన్నారు. ఇదే ఉత్సాహంతో త్వరలో జరగబోయే స్థానిక జడ్పీటీసీ,ఎంపీటీసీ,సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. 22 సోమవారం రోజున గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేయనున్న సర్పంచ్ లకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదనరావు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి నరసింహారావు,వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, ముత్తినేని నరసింహారావు,గోపు రామకృష్ణ(ఆర్కె) నాయుడు,మెంతుల కృష్ణ, అనంతరం సర్పంచ్ కొరస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాక్ డ్రిల్‌ను ప్రయోగాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలి....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-మాక్ డ్రిల్ లో ఖమ్మం అర్బన్ మండలంలోని బొక్కల గడ్డ గ్రామ ప్రజల, ఖమ్మం ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ రోగుల తరలింపు**
**-వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై సమీక్షించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు (డిసెంబర్ 22న) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివారం అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విపత్తులు సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలనుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని, ఖమ్మం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్లను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లైవ్ స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా వరదల కారణంగా బొక్కల గడ్డ మునిగిపోతుందని ఉదయం 9 గంటలకు సమాచారం జిల్లా కంట్రోల్ రూమ్ కు అందుతుందని, ఆ సమాచారం రాగానే ఏ శాఖలను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవెల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వరగా ఖాళీ చేయించాలి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల గుండా రాకపోకల నిషేదం, అంబులెన్స్, లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు, అందుబాటులో ఉండటం, రెస్క్యూ టీం, మెడికల్ టీం ఏర్పాటు చేయాలని అన్నారు. మైక్ సెట్ లతో వరదపై అనౌన్స్ మెంట్ చేయడం, డ్రోన్స్ ద్వారా పరిశీలన, సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టేవిధంగా మాక్ డ్రిల్ ఉండాలని అన్నారు. విపత్తుల సమయంలో స్విమ్మర్స్ వినియోగం, వృద్దులను, దివ్యాంగులను వాలంటీర్ల సహాయంతో తరలిస్తున్నట్లు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మాక్ ఎక్సర్ సైజ్ లో భాగంగా 40 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కొంత మంది ఎత్తైన బిల్డింగ్ లకు తరలింపు, మరికొంత మందిని పునరావాస కేంద్రం రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసి, అక్కడ ప్రజలకు ఆహారం, త్రాగునీరు, లాకర్స్, టాయిలెట్స్ వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పశువుల తరలింపు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. విపత్తుల సందర్భంగా కమ్యూనికేషన్, సెల్ ఫోన్ సిగ్నల్ కట్ అవుతుందని, ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు మాక్ ఎక్సర్ సైజ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.

మాకు ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామని విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటు పాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖ అధికారులు అందరూ సమర్థవంతంగా పనిచేసి మాక్ ఎక్సర్సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రాం, పోలీసు, వైద్య, ఆరోగ్య, పశు సంవర్ధక శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, డి.సి.ఎస్.ఓ, పి.డబ్ల్యు.డి., రవాణా, ఎస్డిఆర్ఎఫ్., రెవెన్యూ, డి.ఆర్.డి.ఓ., మునిసిపల్ శాఖలకు సంబంధించిన అధికారులు, మునిసిపల్ కమీషనర్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు అభినందనలు వెల్లువ..

**-యూత్ ఆదర్శంగా ఉండాలి...భద్రయ్య**





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
ఇటీవల నూతన సర్పంచులుగ ఎన్నుకోబడిన గూదె పుష్పవతి, సవల్ల నాగేశ్వరరావులను ఖమ్మం రూరల్ మండలంలోని ముత్త గూడెం గ్రామానికి చెందిన కురుమ సంఘం మండల కమిటి ఆద్వర్యంలో సర్పంచ్ లను అభినందించారు. ఈమేరకు ఆ సంఘానికి సంబంధించిన సభ్యులు గెలుపొందినారు. మండలంలో కొణిజర్ల గ్రామ సర్పంచ్ గా గూదె పుష్పావతి, చిన్నగోపతి గ్రామానికి చెందిన సవళ్ల.నాగేశ్వరావు,లను ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా గొర్రెల కాపరులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గూదె భద్రయ్య,ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాలమధు మాట్లాడుతూ రాజధికారం మనం కోరుకుంటే వచ్చేది కాదని,ప్రజల ఆశిస్సులతో ఎన్నుకోబడిన మీరు కుల, మత, బేధాభిప్రాయాలు లేకుండా అందరూ మెచ్చే విధంగా పారదర్శకంగా పనిచేయాలని సూచించ్చారు. అంతే కాకుండా ముందు చూపుతో భవితరానికి,యూత్ కి ఆదర్శంగా ఉండాలని అన్నారు. నూతన సర్పంచులు,వార్డు సభ్యులు చింతల నరసింహారావు, కాపర్లు సంఘం కొణిజర్ల అధ్యక్షులు చింతల ఎల్లిబాబు లను ఈ సందర్భంగా అభినందించిన వారిలో జిల్లా కురుమ సంఘం సలహాదారులు తద్దె ఆగమయ్య, గూదె,శ్రీశైలం, గూదె మల్లయ్య,వీరభద్రం,చిన్నం నాగేశ్వరావు,నరేష్,తద్దె వెంకటనారాయణ,భాస్కర్,అంగీరిక వీరబాబు ,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని ఆశీస్సులతో పరిపాలన



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
దేవుని ఆశీస్సులతోనే గ్రామ పరిపాలన కొనసాగిస్తానని నూతన సర్పంచిగా ఎన్నిక కాబడిన సవళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ నాగేశ్వరరావును సిఐసి చర్చి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చర్చి పాస్టర్ జి విజయ రాజు సర్పంచ్ కి ప్రత్యేక ప్రార్థన చేసి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని సుభిక్ష పాలన అందించాలని దీవించారు. అనంతరం సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎవరికైనా దేవుని ఆశీస్సులు అవసరమని ఈ నేపథ్యంలోనే నేడు నిర్వహించే ప్రమాణస్వీకారం కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని తెలుపుతూ కులమత తారతమ్యం లేకుండా ప్రభుత్వ పథకాలను అందిచెందుకు కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ని సన్మానించిన వారిలో సంఘం పెద్దలు గుడిమళ్ళ దేవ సహాయం, రవి, లింగాల డేవిడ్ రాజ్ ,జూపూడి ప్రవీణ్ కుమార్, కొమ్ము జాన్ ప్రకాష్, దేవదాసు,లింగాల అన్నపూర్ణ ,కంటిపూడి రూతమ్మ,కురెల్లి రాణి,గొర్రిముచ్చప్రసన్న, కనకవల్లి తదితరులు పాల్గొని సర్పంచ్ కి శాలువాలు కప్పి సన్మానించారు.

# మేడారం తల్లులను దర్శించుకున్న శెట్టి కుటుంబం





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
తెలంగాణ రాష్ట్రం లోని అతి పెద్ద జాతర మన మేడారం జాతర.. ఆదివాసీ ప్రాంతం ములుగు జిల్లాలో అతి పెద్ద గిరిజన పండుగ.. వనదేవతలు సమ్మక్క తల్లి- సారలమ్మలను దర్శించుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు మరియు అతని కుటుంబ సభ్యులు.. తల్లుల గద్దెల దగ్గరకు వెళ్లి దర్శించుకున్న తరువాత మ్మొక్కులు వున్నవారు వారంతా బంగారాన్ని తూకం వేసి సమర్పించుకుంటారు. ఇది అక్కడ తరతరాలుగా నడుస్తున్న ఆనవాయితీ.. దానిలో భాగంగా శెట్టి దంపతులు వెళ్లి తల్లులను దర్శించుకోవడం జరి గింది..అదే సమయంలో ఇల్లంద్ నియోజకవర్గం మాజీ ఎమ్ఎల్ఏ శ్రీ గుమ్మడి నర్సయ్య కలిశారు.. గుమ్మడి నర్సయ్య ప్రజల మనిషి తనకంటూ ఇల్లు కూడా లేని నిస్వార్ధ జీవి. ఐదు పర్యాయాలు గెలిచిన తన జీవిత ప్రయాణము బస్సు లోనే కొనసాగుతుంది.. తన బయోపిక్ సినిమాగా తీసే తరుణంలో గుమ్మడి నర్సయ్య కలవడం అదృష్టంగా వుంది అని శెట్టి ఫీలయ్యారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.. ఒకరు మృతి..

**-ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు... గాయపడిన వారిని హాస్పిటల్ తరలింపు**





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో ఒక్కరు మృతి చెందగా, బస్సులో ప్రయాణిస్తున్న ముప్పై మందకి స్వల్ప గాయాలయైనట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా వద్ద లారీ టైరు పంచార్ కావడంతో లారీ క్లీనర్ మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో బోధన్ డిపో చెందిన ఆర్టీసీ బస్సు ఒంగోలు నుంచి నిజామాబాద్ వెళ్తూ లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో లారీ టైరు మారుస్తున్న క్లినర్ నితీష్ కుమార్ రామ్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకుని ఘటన స్థలాన్ని హుటాహుటన చేరుకున్న తిరుమలపాలెం ఎస్సై జగదీష్ గాయపడిన ప్రయాణికులను వైద్యశాలకు, మృతదేహాన్ని మార్చురీకి తరలించి, మృతుడు బీహారు కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

# మధిర నుండి పెనుగంచిప్రోలుకు ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యం

**– మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ డి.శంకర్రావు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మధిర నుండి వయ మడుపల్లి–అనిగండ్లపాడు మీదుగా పెనుగం చిప్రోలు కు ప్రతిరోజు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 07:00 గం. మధిరలో బయలుదేరి వయ మడుపల్లి, అనిగండ్లపాడు మీదుగా పెనుగంచిప్రోలుకు చేరుకొని. తిరిగి ఉదయం 08:00 గ లకు పెనుగంచిప్రోలు నుండి బయలుదేరి అనిగండ్లపాడు, మడుపల్లి మీదుగా మధిర కు చేరుకొంటుందని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ సిబ్బంది**



మధిర నుండి విజయవాడ కు వెళ్తున్న గల బస్సు లో ప్రయాణిస్తున్న ఎర్రుపాలెం గ్రామానికి చెందిన పి మం జుల అనే మహిళా ప్రయాణ కురాలు తను కూర్చున్న సీట్ లో తన మొబైల్ ను మర్చిపోయి బస్సు నుండి ఎర్రుపాలెం లో దిగి వెళ్ళగా ఆ మొబైల్ ను గమనించిన బస్సు కండక్టర్. షేక్ నాగులమీరా (ఈ.827064) డ్రైవర్ ఎల్ వివి రెడ్డి (ఈ. 826250 ) ప్రయాణికురాలికి సమాచారం ఇచ్చి ఆమె బంధువులకు మొబైల్ ను అప్పగించారు. నిజాయితీగా మొబైల్లో అప్పగించినందుకు పి మంజుల కుటుంబ సభ్యులు కండక్టర్, డ్రైవర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. డిపో మేనేజర్ శంకర్రావు కండక్టర్ డ్రైవర్ లను అభినందించారు.

# ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయం కావాలి

**–డాక్టర్ కాపామురళీకృష్ణ**

**–ఘనంగా మాదినేని సునీత జన్మదిన వేడుకలు**



**వైరా సూర్య ఆర్ సి ::** సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఒక శక్తివంతమైన ఆయుధమని ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయంగా మారాలని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కప మురళీకృష్ణ ఆకాంక్షించారు.వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత జన్మదిన వేడుకలు ఆదివారం వైరాలో ఘనంగా శాఖ గ్రంథాలయంలో నిర్వహించారు .పుట్టినరోజు సందర్భంగా వరసిద్ధి వినాయక మందిరంలో గోవులకు తౌడును 12 వార్డులో ఉన్న అంగనవాడి కేంద్రంలో పిల్లలకి ఆట వస్తువులను శాఖ గ్రంథాలయంలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు రీడింగ్ ప్యాడ్స్ ను ఈ సందర్భంగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత అధునాతన సాంకేతికత సోషల్ మీడియా యుగంలో ప్రస్తుత విద్య వ్యవస్థ కేవలం మార్కులు ర్యాంకులు చుట్టూనే తిరుగుతుందని ఇది మనిషిని సంస్కరించలేక పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాటితరం ఆలోచన విధానం విలువలు నేడు కల్తీ కేవలం ఉద్యోగం సంపాదన ధోరణిలో పడి మానవ జన్మ సార్థకతను మరిచిపోతున్నారని మురళీకృష్ణ తెలిపారు. మరల పాతకాలపు సంస్కారం మళ్లీ రావాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు పుస్తకాలు చదవవలసిన వలసిన అవసరం ఉందని



పేర్కొన్నారు.సోషల్ మీడియాలో ఇచ్చే సంతృప్తి తాత్కాలికమైనదని పుస్తకాల ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతం అని పేర్కొన్నారు. మాదినేనిసునీత తమ పుట్టినరోజున వివిధ సేవా కార్యక్రమాలు చేయటం సమాజానికి ఉపయోగపడే విధంగా గ్రంథాలయానికి చదువుకు అవసరమైన రీడింగ్ ప్యాడ్స్ ను విరాళంగా అందించిన సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించి జ్ఞాన వికాసానికి బలమైన పునాది వేస్తాయని మీ సేవా భావం సామజిక బాధ్యత మరెందరికు ఆదర్శంగా నిలవాలని మీ జీవితం ఎల్లప్పుడూ ఆరోగ్యం ఆనందం విజయాలతో నిండిపోవాలని తెలిపారు అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులందరు సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సునీత మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు కొల్లా రాంబాబు మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని లక్ష్మణరావు పుప్పాల అనంతరామయ్య సరిపుడి రాము గ్రంథ పాలకులు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభని చాటిన లక్ష్య టాలెంట్ స్కూల్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** ప్రతిభా పరీక్షల్లో లక్ష్య టాలెంట్ స్కూల్ వియ్యం బంజర్ విద్యార్థులు ప్రతిభను చాటారు.విశ్వహిందూ పరిషత్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలలో లక్ష టాలెంట్ స్కూల్ విద్యార్థులు సి హెచ్ తపస్వి జిల్లా సెకండ్ ర్యాంక్, టి. ప్రియ కృతిక, పి. భవ్య మహాలక్ష్మి లు థర్డ్ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా పలువురు సాధించిన చిన్నారులను అభినందించారు. లక్షా టాలెంట్ స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాటేపల్లిని పరామర్శించిన మైనారిటీ నాయకులు

**కల్లూరు డిసెంబర్ 21**

**(సూర్య న్యూస్)**



కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ని కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ బాజీ, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రెహ్మత్ ,ముస్లిం మైనార్టీ నాయకులు, వడ్డ కాలనీ నాయకులు దుర్గారావు శనివారం పరామర్శించారు త్వరగా కోలుకోవాలని కోరారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ఆరోగ్యానికి సంబంధించిన తగు సూచనలు చేశారు.

## శంకుస్థాపన గద్దె నిర్మాణ ప్రదేశం పరిశీలించారు

**–ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ శ్రీరామ్ నగర్ 28 వ వార్డు నందు గల కల్వర్ట్ కు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చే శంకుస్థాపనకు గద్దె నిర్మాణానికి స్థల పరిశీలనలో భాగంగా ఆదివారం రోజు మున్సిపల్ ఏఈ తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఏదులాపురం మున్సిపాలిటీ నాయకులు వెంపటి రవి , భూక్య సురేష్ నాయక్ ,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారి, వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, ఎండి హుస్సేన్, సుంకర రమేష్, కిరణ్, శివలింగం, మోహన్ రావు, వీరయ్య, వీరన్న, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు మరియు శ్రీరామ్నగర్ కాలనీవాసులు మంత్రి కి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.

## అను నేను...నేడు కొలువుతీరునున్న కొత్త సర్పంచులు.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** గ్రామాల్లో నూతన పాలకవర్గం కొలువుతీరడానికి ముహూర్తం కొన్ని గంటలు మాత్రమే ఉంది. ఈ రోజు గ్రామాల్లో కొత్త పాలకవర్గం అను నేను.... అంటూ ప్రమాణ స్వీకారం చేయనుంది. ఇప్పటికే గ్రామపంచాయతీ లకు రంగులు వేసి తీర్చిదిద్దుతున్నారు. చింతకాని మండల వ్యాప్తంగా 26 మంది సర్పంచులు తోపాటు ఆయా గ్రామాలలో విజయం సాధించిన వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కొత్తపాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసే రోజే తొలి సమావేశం నిర్వహించనున్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తీర్మానాలు ఆమోదించనున్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన లారీ

**– లారీ డ్రైవర్ మృతి.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** లారీ చెట్టుకు ఢీకొట్టడంతో భవాని మాలలో వున్న లారీ డ్రైవర్ జంగం నరసయ్య (50) మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామ శివారులో మినీ డీసీఎం వ్యాను ఖమ్మం వైపు వెళుతుండగా వెనక నుండి గుర్తుతెలియని లారీ ఢీకొట్టడంతో అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో సమాచారం అందుకున్న వి ఎం బంజర్ పోలీసులు క్రేన్ సహాయంతో తీవ్ర గాయాలతో ఉన్న లారీ డ్రైవర్ ని బయటికి తీసి పెనుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతుడు ఏపీ రాష్ట్రం జగ్గయ్యపేట మండలం గుండ్లగాయపాలెం గ్రామానికి చెందిన జంగం నరసయ్య గా గుర్తించారు. చిల్లకల్లులో నివాసం వుంటున్నారు. ఆయనకు భార్య వున్నారు. వియ్యం బంజర్ ఎఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# క్రమశిక్షణకు మారుపేరు జనసేవాదళ్

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- ఏక్ దో ఏక్ అంటూ కదం తొక్కిన కామ్రేడ్స్
- ఉత్సాహంగా సాగిన రెండవ దశ శిక్షణ శిబిరం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





యువతలో రాజకీయ సైదాంతిక క్రమశిక్షణకు మారుపేరు జన సేవాదళ్ అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురంలోని ఓపెన్ గ్రౌండ్లో రెండవ దశ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు ఏఐవైఎఫ్ జెండాను ఆ సంఘం జిల్లా కార్యదర్శి ననాబాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగం, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... యువతలో రాజకీయ క్రమశిక్షణ కోసం చంద్ర రాజేశ్వరరావు జన సేవాదళ్ కు శ్రీకారం చుట్టారన్నారు. నాటి నుంచి యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరివర్తన, సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి దోహద పడిందన్నారు. జనాభాలో సగానికి పైగా కలిగిన యువత పాలక వర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనలో పాలకులు విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైతన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తుమన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తు న్నామని తెలిపారు. జన సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల ఐలయ్య ఇన్స్ట్రక్టర్గా శిక్షణ ఇచ్చారు.. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్, మామిడాల కిరణ్ ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్,సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ రూరల్ మండల కన్వీనర్ దండి రంగరావు, సిపిఐ ఖమ్మం రూరల్ మండలం నాయకులు వెన్నం భాస్కర్ మిడకంటి పెద్ద వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మామిడి శంకర్ రెడ్డి, 31వ డివిజన్ కార్యదర్శి దొంతగని వెంకన్న, మండల నాయకులు గణపరపు వీరన్న, రైతు సంఘం సీనియర్ నాయకులు మామిండ్ల నిరంజన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి రామకృష్ణ సిపిఐ సీనియర్ ఏఐవైఎఫ్ నాయకులు దొంతగాని ఉపేందర్, మండల ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి, రెడ్డబోయిన వెంకటేష్, దండి రమేష్ ఏఐవైఎఫ్ మండల నాయకులు, మెల్లెచెరువు రవి,ఎఐటియుసి జిల్లా నాయకులు మెల్లెచెరువు గురవయ్య, ఏఐవైఎఫ్ సీనియర్ నాయకులు వెంపటి రాము మేళ్ళచెరువు సాయి ఏఐవైఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులను సన్మానించిన ప్రముఖ న్యాయవాది

**కల్లూరు డిసెంబర్21(సూర్య న్యూస్)**



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మండల పరిధి చంద్రుపట్ల గ్రామ పంచాయతి సర్పంచ్గా ఘన విజయం సాధించిన కాటంనేని విజయ లక్ష్మి వెంకటేశ్వరరావు దంపతులను ఖమ్మం జిల్లా ప్రముఖ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాటమనేని రమేష్ తన స్వగ్రామమైన చుంద్రుపట్ల లో ఆయన స్వగృహమునందు ఘనంగా సన్మానించారు, అదేవిధంగా ఉపసర్పంచ్ పైళ్ల రాధాకృష్ణ, వార్డు సభ్యులు వల్లభనేని రవి, నరసింహారావు లను కూడా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపి పరిపాలనలో న్యాయపరమైన సందేశాలు ఉంటే తను సహకరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లభనేని భాస్కరరావు, వల్లభనేని శ్రీను, దొడ్డ పూనేని రవి, కొమ్మినేనిరాము తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



రైతులు ప్రజా పాల న లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు గత బీఆర్ఎస్ పాల నలో ధాన్యం కొనుగోలు,మధ్య తేడాను గమనిం చాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. ఆదివారం ఆయన మధిర మార్కెట్ యార్డ్ లోని వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుండి కొనుగోలుచేసిన సన్నబియానికి 500 రూపాయలు అద నంగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు .. సన్నబియానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికిధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బానవత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, ఆవుల కిరణ్, అల్లాడి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది

**-ఆహార అలవాట్లు, అధిక ఒత్తిడి వలనే ఆరోగ్య సమస్యలు**
**-షుగర్ పేషెంట్లు తరచూ గుండె, కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలి**
**-నిరంతర వైద్య సేవలో వైరా బోడేపూడి వైద్య శిబిరం,-126 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం నిర్వహణ**
**-ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరా సూర్య ఆర్సీ ః**



ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ప్రముఖ ప్రజా వైద్యులు చీకటి భారవి, బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడవ ఆదివారం నిర్వహించే బోడేపూడి వైద్య శిబిరాన్ని 126వ నెల విజయవంతంగా నిర్వహించారు. గత 10 సంవత్సరాల క్రితం నుంచి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. నెల రోజులకు సరిపడా మందులను కేవలం100 రూపాయలకే అందిస్తున్నారు. వైద్య శిబిరం పై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు సంవత్సరాల తరబడి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో డాక్టర్లు, వాలంటీర్ల కృషి అభినందనీయం. ఆదివారం ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జట్ల రంగారావు గుర్రం రమణారెడ్డి బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీకటి భారవి, బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు వలన ప్రజలకు ఉచితంగా వైద్యం లభించడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ వైద్య రంగాన్ని, ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నేడు దేశంలో లక్షలాదిమంది పేద ప్రజలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ వైద్య రంగానికి అధికంగా నిధులు కేటాయించాలని కోరారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, ఆధునిక ఆహార అలవాట్లు, నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆదునిక కార్పొరేట్ కాలంలో మనిషి జీవన ప్రమాణ కాలం తగ్గుతుందని అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం చేయాలని, సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరేడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరెగూడెం సర్పంచ్ ను సన్మానించిన కేంద్ర మంత్రి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డే విశాల ను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సన్మానించారు. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మం డలం లోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డె విశాల ఆధ్వర్యంలో ఆదివారం ఏపీ లోని మంగళగిరి లో కేంద్ర మంత్రి చంద్రశేఖర్ ను,తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్,వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిన శేషగిరి, వార్డు సభ్యులు చారీ,వడ్డె విజయ్,నవీన్,వినయ్, కోలేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం



- నాపై కుట్ర జరుగుతోంది.., చట్టపరంగా బుద్ధి చెబుతా"
- ఆ కంపెనీతో నాకు ఎలాంటి సంబంధం లేదు
-రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఈ అబద్ధపు కేసులు
-విలేకరుల సమావేశంలో బీజేపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తన ఎదుగుదలను అడ్డుకోవడానికి ప్రత్యర్థులు నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని పార్టీ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, కొంతమంది దుష్టశక్తులు ఏకమై తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివాదాస్పద కంపెనీలో తనకు భాగస్వామ్యం ఉందని వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. "సదరు కంపెనీలో నాకు ఎటువంటి వాటా , భాగస్వామ్యం లేదు అని, కేవలం ఆ కంపెనీ వ్యక్తులు నాకు తెలుసు అన్న కారణంతో నన్ను ఈ కేసులోకి లాగడం అత్యంత దురదృష్టకరమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితులపై స్పందిస్తూ, "ధర్మం ఎప్పుడూ నిజాయితీ పక్షాన ఉంటుందనీ, తాత్కాలికంగా అధర్మం గెలిచినట్లు అనిపించినా, తుది విజయం మాత్రం సత్యానిదే అవుతుంది" అని వ్యాఖ్యానించారు. చట్టంపై ,పోలీసు వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, విచారణలో భాగంగా పోలీసులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తామని, పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఆయన తెలిపారు. దురుద్దేశపూర్వకంగా తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. చట్టపరంగా పోరాటం చేసి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడమే కాకుండా, తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై పరువు నష్టం దావా వేస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల్లో ఉన్నంత మాత్రాన ఎవరిపై పడితే వారిపై ఆరోపణలు చేయడం సరికాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. చివరగా, తనను నమ్ముకున్న కార్యకర్తలు, మిత్రులు ప్రజలు అధైర్య పడకూడదని, సత్యం త్వరలోనే వెలుగులోకి వస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మీడియా ఇంచార్జి డా. నెల్లూరి బెనర్జీ, ఉపాధ్యక్షులు వీరవల్లి రాజేష్ గుప్తా, సుదర్శన్ మిశ్రా, రజినీ రెడ్డి, మనీ, సోషల్ మీడియా ఇన్చార్జి శ్రీకృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బారావు, రుద్ర గాని మాధవ్, మేకల నాగేందర్, తదుపునూరి రవీందర్ పాల్గొన్నారు

# బీజేపీది గాడ్సే వారసత్వం



-గాంధీ పేరు అంటే అంత అయిష్టమా
-దేశం నుండి బిజెపిని బహిష్కరించాలి
-డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

బీజేపీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వమని నేడు బిజెపి ప్రభుత్వం విధానాలతో తేటతెల్లం అవుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు టిపిసిసి ఆదేశానుసారం ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ నందు గాంధీ విగ్రహం దగ్గర నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ, ఈ దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం 11 ఏళ్ల పరిపాలల్లో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ. పేదరికాన్ని నిర్మూలించాల్సిన ప్రభుత్వమే, పేదరికాన్ని పెంచి పోషిస్తుంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ప్రతి పేదవాడికి ఉపాధి కల్పించి తద్వారా వారి జీవన శైలిని మార్చే విధంగా ఆకలి మరణాలు ఉండకూడదని ఓ బృహత్కర కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు ఉపాధిని కల్పించే ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆ పథకం పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గా రూపొందించి ప్రజలకు అందిస్తే నేడు ఆ చట్టాన్ని రద్దు చేసి రాక్షస ఆనందాన్ని పొందుతున్న ఈ బీజేపీ ప్రభుత్వం పనితీరును ఖచ్చితంగా ఎండగడతామని, ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఇలాంటి ద్వంద వైఖరిని మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర బిజెపి కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్పు పై మోదీపై మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మీ వెంకన్న, పల్లెబోయిన భారతి చంద్రం, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ రజి భాయ్, సున్నా మాధవరావు, బెదడ సత్యనారాయణ, కిలారి అనిల్ కుమార్, నాళం సతీష్, షేక్ రషీద్, ఏలూరి రవికుమార్, వసీం, మహమూద్, బెజ్జం గంగాధర్, విప్లవ కుమార్, రాకేష్ , ఫజల్, వెంకట్రావు, ఫరీద్ ఖాద్రి, సందీప్, షఫీ, కే నారాయణ, బొమ్మ ఉదయ్, పండు, భూక్యా సురేష్ నాయక్, జాని, ఊరుకొండ చంద్రిక, మంగ, అన్నపూర్ణ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం....

-జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర్ణ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అపర్ణ తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం ఆదివారం న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర్ణ మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద బీమా కేసులను అధిక సంఖ్యలో లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరిగిందని అన్నారు.



న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందని, లోక్ అదాలత్ తో రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షిదారులు రాజీ పడడం ద్వారా ఇరు పక్షాలు గెలుపొందే అవకాశం ఉందన్నారు. ఇరుపక్షాలు గెలవడం ద్వారా ఇద్దరి మధ్య మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. ఖమ్మం అడ్వకేట్ల సంఘం అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లోక్ ఆదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక లోక్ అదాలత్ సహకరించిన భీమా కంపెనీలు, పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన ఓ రోడ్డు ప్రమాద కేసులో బాధితుడు తేళ్ల నరేంద్ర సాయి యాక్సిడెంట్ వల్ల చేయి కోల్పోవడంతో శాశ్వత అంగవైకల్యం ఏర్పడడంతో పరిహారం కోసం జిల్లా కోర్టులో కేసు దాఖలు చేయడంతో పిటిషనర్ న్యాయవాది, ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది హరేందర్ రెడ్డి తో మాట్లాడి కేసు రాజీ చేయగా బాధితునికి నష్ట పరిహారంగా 39 లక్షల 50 వేలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో లోకదాలత్ అవార్డు బహుకరించి పూల మొక్క బహుకరించారు. మరో



రోడ్డు ప్రమాద కేసులో బాధితునికి 8 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీ అంగీకరించడంతో న్యాయవాది బండారుపల్లి గంగాధర్, పిటిషనర్ న్యాయవాది దొబ్బల సురేష్ సమక్షంలో న్యాయమూర్తి అవార్డు బహుకరించారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి గోడిసెల అఖిల 81 కేసు పరిష్కరించారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాం ప్రసాదరావు, సీనయ్య, మురళీమోహన్, శివరంజని, దీప, రజిని, బిందుప్రియ, మాధవి, అఖిల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, పోలీస్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

**లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులు**

**సివిల్ 59, క్రిమినల్ 999**
**ప్రమాద బీమా కేసులు 63, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 6394, కుటుంబ తగాదాలు 20, బ్యాంక్ కేసులు 144, ఈపీలు, 09, చెక్ బౌన్స్ కేసులు 370, సైబర్ క్రైమ్ కేసులు 37, మొత్తంగా 8095 కేసులు పరిష్కారం అయ్యాయి.**

సూర్య
www.suryaa.com
సోమవారం 22 డిసెంబర్ 2025

# అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలను సోపానం వేసుకోండి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-బల్లేపల్లి ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

విద్యార్థులు అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలను సోపానం వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు .ఆదివారం బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనేక అపజయాల నుంచి గుణపాఠం నేర్చుకుని రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టారని, అదే విధంగా మన ఇస్రో -ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కూడా రెండు అపజయాల తర్వాత మాత్రమే చంద్రయాన్ 3 తో విజయం సాధించి చంద్రునిపై మన శాటిలైట్ దింపగలిగామని వివరించారు. స్థానికంగా లభించే పరిసరాల నుంచి ప్రపంచం మానవాళిని రక్షించే పెన్సిలిన్ తయారు చేసిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తూ పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యపరిష్కారాల దిశగా వారి ఆవిష్కరణలు ఉండాలని సూచించారు. 900 మంది విద్యార్థులతో ఎగ్జిక్యూటివ్ ప్రదర్శింపచేసి, పదిహేను వేల మందికి పైగా విద్యార్థులు



వీక్షించిన సైన్స్ ఫెయిర్ ను అందించిన జిల్లా విద్యాశాఖను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి థీమ్ నుండి సీనియర్ విభాగంలో, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ రెండు రోజులలో హాజరైన 4500 మంది విద్యార్థులకు భోజనాన్ని, ఆప్యాయ అతిధ్యాన్ని ఇచ్చి, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వారు అందించి, అందరి మన్ననలు పొందారు. అనంతరం విజేతలకు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు మధ్యాహ్నం సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ ను వైరా శాసనసభ సభ్యులు రాందాస్ మాలోత్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. అనేక ప్రదర్శనలు తిలకించి, వారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా సైన్స్ అధికారి ప్రభాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



























# 45వ డివిజన్‌లో పర్యటించిన దీపక్ చౌదరి..









**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఆదివారం నాడు మామిల్లగూడెం మయూరి టవర్స్ సమీపంలోని గల డివిజన్లో గడపగడపకు దీపక్ చౌదరి కార్యక్రమంలో భాగంగా నాగండ్ల దీపక్ చౌదరి 45వ డివిజన్లో పర్యటించారు. ఈ క్రమంలో ఉప్పు రామప్ప ఇంటికి వెళ్లి పెద్దాయన పలకరించిన క్రమంలో పెద్దాయన ఉప్పు రామప్ప డివిజన్లో పలు సమస్యలను ఖమ్మం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దానికి దీపక్ చౌదరి వెంటనే స్పందిస్తూ పలు సూచనలు సలహాలు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో శ్రీ సిరిసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మయూరి టవర్స్ యజమాని శ్రీహరి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి నారాయణ, సాఫ్ట్వేర్ ఇంజనీర్ వినోద్ కుమార్ ,లెక్చరర్ వీరబాబు, సుశాంత్ ,సతీష్ చారి, నాగా చారి ,వెంకటాచారి ,సాగర్ ,సతీష్, డీజే బ్రదర్స్ ,పోస్టల్ బ్రదర్స్ ,మరియు డివిజన్లోని ప్రజలు అధికంగా హాజరైనారు.

# శ్రీ కోట మైసమ్మ తల్లి వారికి భక్తుల వితరణ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 21) మండలంలోని ఉసిరికాయపల్లి గ్రామం నందు ఆదివారం శ్రీ వాట మైసమ్మ తల్లి అమ్మవారి భక్తు డైనటువంటి పసుమర్తి నాగేశ్వరావు పద్మావతి దంపతుల గార్లచే అమ్మవారికి ప్రతి ఆదివారం ఇచ్చే పంచ హారతుల్లో ఒకటైన వెండి ఏక హారతి నీ దేవాలయ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావుఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీ కె వేణుగోపాలచార్యులు గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణ వాతావరణానికి యత్నించిన పలువురిపై రెండు కేసులు : ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వైయస్సార్సీపి బైక్ ర్యాలీ సందర్భంగా నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమీపంలో ఘర్షణ వాతావరణానికి యత్నించిన పలువురిపై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో రెండు నాన్- బెయిలాబుల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. అనవసరమైన చర్యలతో శాంతి భద్రత విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఇన్స్పెక్టర్ అన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**- ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-**





పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు, ఐటిసి పేపర్ బోర్డ్ టిఎన్టియుసి యూనియన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ పర్యావరణ ప్రేమికులు లగడపాటి రమేష్ చంద్ పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెలుచుకున్న స్వర్గీయ భాగం నారాయణ దశదిన కార్యక్రమాల్లో భాగంగా జరిగిన సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు.భాగం నారాయణ క్రీడారంగంలో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని, వ్యవసాయ రంగంలో ఆదర్శ రైతుగా ఎంతోమంది రైతులకు వ్యవసాయ మెలుకువలు నేర్పారని, వ్యవసాయంలో రైతులు ఆర్థికంగా ఎదగాలని పలు సూచనలు ఇచ్చేవారని తెలిపారు. అందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్రమోడీ నుండి ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ ప్రతి రోజు ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా నేటికి 2000 రోజులు స్వర్గీయ భాగం నారాయణ దశదినకర్మ కార్యక్రమాలలో భాగంగా వారిని స్మరించుకుంటూ మొక్కలు పంపిణీ, మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గుండెపుడి పంచాయతీ సర్పంచ్‌గా అరుణ గెలుపు

**-సహకరించిన ఓటర్లకు, మిత్రపక్షాలకు కృతజ్ఞతలు**

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి సుమంత్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



మండలంలోని గుండెపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ గా భూక్యా అరుణ ను గెలిపించిన పంచాయతీ పరిధిలోని ఓటర్లకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి సుమంత్ శనివారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. ఈనెల 17న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్,సిపిఐ,తెలుగుదేశం,సిపిఐ ఎంల్ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్యా అరుణ గెలుపొందారని పేర్కొన్నారు. అరుణ గెలుపుకు సహకరించిన మిత్రపక్ష పార్టీలకు సుమంత్ కృతజ్ఞతలు తెలిపారు. గుండెపుడి గ్రామపంచాయతీని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు కృషి చేయాలని కోరారు.గెలిచిన సర్పంచ్ గుండెపుడి గ్రామ పంచాయతీ అభివృద్ధికి శాయశక్తుల పాటుపడాలన్నారు. ఎన్నికలో తమతో పోటీపడి ఓటమి చెందిన మిత్రులు తమ కుటుంబ సభ్యులేనని, ఎన్నికల సమయంలో ఎవరినైనా నొప్పించి ఉంటే మన్నించాలని సుమంత్ పేర్కొన్నారు. వారి సహకారంతో గ్రామాభివృద్ధిలో ముందుకు వెళ్లాలని కోరారు. గ్రామంలో తాను ఏ వ్యక్తికి వ్యతిరేకం కాదని తెలిపారు. తనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం కాదని,నారా చంద్రబాబు నాయుడుపై ఉన్న అభిమానంతో విద్యార్థి దశలో రాజకీయాల్లో ప్రవేశం చేసానన్నారు. ఎన్నికల్లో తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు దుద్దుకూరి సుమంత్ హృదయపూర్వక శుభాకాంక్షాలు తెలిపారు.

## గురుకులాల ఉమ్మడి జిల్లాల విద్యార్థులు

## ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపాల్‌లు ఎమ్మెల్యే.









**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 21)ఉమ్మడి ఖమ్మం జిల్లా నిర్వహిస్తున్నటువంటి జోష్ -3 జోనల్ గేమ్స్ టీజీ ఎంఎస్ జూనియర్ కాలేజీ వైరా గర్ల్స్ వన్ కారేపల్లి నందు నిర్వహిస్తున్న మూడవ చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులగా వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పాల్గొన్నారు.వీరితో పాటు కారేపల్లి సీఐ సాగర్,ఎస్సై గోపి, పంచాయతీ సెక్రటరీ కృష్ణవేణి,ఇతర గ్రామ అధికారు లు పాల్గొనీ విద్యార్థినుల కి ఆటల ప్రాముఖ్యత ను తెలుపుతువారిని చైతన్య పరిచారు.ఈ రోజు జరిగిన ఖో ఖో, వాలీబాల్,టెన్నికోట్ మరియు అథ్లెటిక్ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ ఎల్ టి సి మేడమ్ శ్రీమతి. అరుణ కుమారి మేడం,ఆతిథ్య పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి.సావిత్రి, ఖమ్మం గర్ల్స్ హై1 ప్రిన్సిపాల్ శ్రీమతి. శైలజ, మైనార్టీ జూనియర్ కళాశాల ఖమ్మం గర్ల్స్ 1 ప్రిన్సిపాల్ శ్రీమతి,అఖిల,ఖమ్మం గర్ల్స్ 2 ప్రిన్సిపల్ శ్రీమతి.సీతామహాలక్ష్మి, కొత్తగూడెం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి అర్పిన్,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి. బిపాషా, బూర్గంపాడు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి గీత, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి. జ్యోతి,అశ్వరావు పేట పాఠశాల - కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి. సంగీత, ఆయా విద్య సంస్థల పీ ఈ టి లు, పీడీ లు,టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.





# భరోసా వెల్ఫేర్ సొసైటీ ఔదార్యం

**-నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయం**

**మణుగూరు రూరల్,**

**సూర్య (మేజర్ న్యూస్)-**



ఓ నిరుపేద అంత్యక్రియలకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మణుగూరు ఏరియా భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్.టి.ఆర్ నగర్ కు చెందిన వంకా భద్రయ్య అనారోగ్యంతో చనిపోయారు. నిరుపేద కుటుంబం కావడంతో సమాచారం తెలుసుకున్న భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు భద్రయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.మానవతా దృక్పథంతో తమవంతు కర్తవ్యంగా రూ 5వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ భరోసా వెల్ఫేర్ సొసైటీ తమ వంతు బాధ్యతగా సమాజంలో అత్యఅవసర కాలంలో అనాథలకు, వృద్ధులకు, నిరుపేదలకు సహాయం చేస్తూ మద్దతుగా నిలుస్తూ తమ సేవలు అందిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎం.డి. అమీనుద్దీన్, బాబురావు , వీరన్న , సురేష్ , ఎండి హబీబ్ పాల్గొన్నారు.

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-**



వైయస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పినపాక మండల పరిధిలోని పాతరెడ్డి పాలెం పంచాయతీలోని చింతల బయ్యారం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తోట బాలకృష్ణ, మునిగల సంతోష్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.జై జగన్,జైజై జగన్ హ్యాపీ బర్త్డే జగనన్న అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మునిగల సంతోష్,రవి,తోట సతీష్, రాధాకృష్ణ,నవీన్ పొనగంటి సాంబశివరావు, శరత్, గుడ్ల శివ, గుమ్మల మహేష్, వల్లి శివ, శివకృష్ణ, పున్నారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



వైయస్సార్సీపి అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. చింత అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ నాయకులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి అభిమానులు వైఎస్ఆర్సిపి జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో వైయస్సార్ అభిమానుల సమక్షంలో కేక్ ని కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. 2029 ఎన్నికల్లో ఘన విజయం సాధించి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముత్రి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాజీ ఎమ్మెల్యే నల్లగడ్ల స్వామి దాసు, కోటగిరి సుధాకర్ బాబు, భుక్యా కృష్ణ వేణి, వంగా దామోదర్, బజ్జూరి గోపి, గోదా రాంబాబు, చీపు లక్ష్మణ్, వేముల నవీన్, కాటిని చెన్నకేశవ, దేశిని యశ్వంత్, గోదా విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు నిరసన

## కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
ఆదివరం దేశం లోని పేద ప్రజలకు ఆపన్న హస్తం గా 2005 వ సంవత్సరం లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంని ప్రారంభించి దేశ ప్రజలకు ఆర్థిక భరోసాని కల్పించింది. నేడు భారతీయ జనతా పార్టీ అధికారంని అడ్డు పెట్టుకొని ఆ పథకానికి వున్న మహాత్మా గాంధీ పేరును మార్చి జాతిపితను అవమానించింది. ఇలా పేరు మార్చి అవమానించిన కారణం గా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లి నూతి సత్యనారాయణ గౌడ్లి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఖమ్మం నగరం లోని గాంధీ చౌక్ నందు గల మహాత్ముని విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గ ప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు ,



బాలసాని లక్ష్మీనారాయణ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి వెంకయ్య , వడ్డేబోయిన నరసింహారావు , ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ ఖమ్మం జిల్లాలో 120 పాఠశాలల్లో రామాయణం పోటీలు విజయవంతం







ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
భారతదేశం లో యువత సంఖ్య గణనీయంగా చాలా ఎక్కువని గర్వపడతాము . యువతని సక్రమమైన మార్గంలో పెట్టే ప్రయత్నంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ చేస్తున్న ప్రయత్నము . శ్రీ మద్భగవద్గీత , శ్రీ రామాయణము రెండూ కూడా వ్యక్తిత్వ వికాసము ( పర్సనాలిటీ డెవలప్మెంట్ ) కోసమేనని ఎందరో మహానుభావులు సోదాహరణంగా తెలియజేశారు . అటువంటి అద్భుతమైన గ్రంథాల గురించి పిల్లలకు చిన్న వయసు నుంచి బోధించడం వల్ల మంచి సమాజం ఏర్పాటు చేయ గలమనీ విశ్వ హిందూ పరిషత్ ఖమ్మం జిల్లాలో 120 పాఠశాలల్లో రామాయణం పోటీలు నిర్వహించింది . ఒక్కొక్క పాఠశాల నుండి 3 భాగాలు గా 1080 పిల్లలకు మొదట , రెండవ , మూడవ ఉత్తీర్ణులు అయినా వారందరికీ ఈ గ్రంథాల ప్రాముఖ్యత , మన దేశ సంస్కృతి , మానవత నైతిక విలువలు తెలిపే ప్రయత్నం గా నగరంలోని వాసవి గార్డెన్స్ కళ్యాణ మండపం నందు కార్యక్రమం నిర్వహించింది . నగరంలోని అన్ని పాఠశాల నుంచి విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొని రామాయణం పోటీ పరీక్ష లో పాల్గొని విజయవంతం చేశారు . కార్యక్రమంలో రామాయణం , మహాభారతం , భగవద్గీత గ్రంథాల విశిష్టత గురించి , ఎల్ ఈ డి స్క్రీన్ మీద వివరించటం జరిగింది . ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు బోనాల రామకృష్ణ , రాణా ప్రతాప్ , వనం కిషన్ రావు , నేరెళ్ల శ్రీనివాస్ , బండి నాగేశ్వరరావు , కేశ శశాంక్ , చలమల వెంకటేశ్వర్లు , కృష్ణ , లక్ష్మీనారాయణ , భానుమతి , నాగమణి , శ్రీవాణి , కృష్ణప్రియ , రాము , రవి అన్ని పాఠశాల ల యజమాన్యం వారు , టీచర్స్ , ఇస్కాన్ గురువులు , సత్య సాయి సేవా సేవకులు , వాసవి గార్డెన్స్ కమిటీ వారు , చెరుకూరి కృష్ణ మూర్తి , జీవీ మాల్ అధినేత గుర్రం ఉమా మహేశ్వర్ , కటకం హోండా అధినేత కటకం గిరి , వర్తక సంఘం అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ , గోళ్ళ మురళి , వివిధ వ్యాపార పారిశ్రామిక వర్గాలవారు కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు శుభ ఆశీస్సులు అందించారు.

# రాజశేఖర్ ఆధ్వర్యంలో మాజీ సి యం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 21 :
మునిసిపాలిటీ పరిధి అంబేద్కర్ నగర్లో మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు రాచప్రోలు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైఎస్ఆర్పి అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవం జరుపుకున్నారుఆదివారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు రాచప్రోలు రాజశేఖర్ సూచనలు మేరకు సభ్యులు నల్లపు రాజు,మేక వంశీ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జగన్మోహన్ రెడ్డి భారీ ఫ్లెక్సీ ఎదుట భారీ కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు స్వయంగా వారి గృహాలకు వెళ్లందించే బృహత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజల పక్షపాతిగా వారి హృదయాలలో చిరస్థానం సంపాదించారని ఆయన సేవలను కొనియాడారు. ఆ భగవంతుడు దయతో ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ త్వరలోనే ప్రజా సేవలు అందించడానికి అధికారంలోకి వచ్చి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం జగన్ అభిమానులకు కేకులు, మిఠాయిలు,స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన రాజు, బర్రె. రవి, కొండ రామకృష్ణ, కోట ప్రవీణ్, హరి గిరి, నాగరాజు, టిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పేరేపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం.. నిర్వహించిన ప్రిన్సిపాల్

**– కారేపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులు పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి (కారేపల్లి (డిశంబర్ 21)కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పేరేపల్లి లో శీతాకాల శిబిరాన్ని నిర్వహించారు.గ్రామంలో పారిశుద్ధ పనులను నిర్వహించారు.వీధులను ఊడ్చి గ్రామస్తులను చైతన్యం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు రక్తహీనత పరిశుద్ధ లోకం పై విశ్రాంత సిహెచ్ఓ రమ కుమారి ఆహ్వానం కల్పించారు మహిళలకు ఐరన్ లోపంతో రక్తహీనత కు గురవుతారని ఐరన్ లోపానికి ఆకుకూరలు, సీ విటమిన్ గల వాటిని ఎక్కువ తీసుకోవాలని సూచించారు.బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా వ్యక్తిగతం మరుగుదొడ్లు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ ఎన్.విజయ కుమారి ప్రోగ్రాం అధికారిని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వైయస్సార్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు అనంతరం బాణాసంచా కాల్చి , ఆంధ్ర సీఎం అని నినాదాలు చేస్తూ మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ యూత్ సభ్యులు గుర్రాల నాగభూషణ్ రెడ్డి, శీలం బాలకృష్ణారెడ్డి,గూడూరు నర్సిరెడ్డి, కర్నాటి. రాజా, కాటూరు. మణికంఠ, బాజినీడు.రాజేష్,తాళ్లూరు శ్రీనివాసరావు,వేమిరెడ్డి. రామ్మోహన్ రెడ్డి, బండారు శీను, గణేష్,గూడూరు కృష్ణారెడ్డి. శీలం.కృష్ణారెడ్డి,సుందర్ రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, వేమిరెడ్డి సాయి, వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):
వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన బోనకల్ లోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద ఆదివారం వైఎస్ఆర్పి నాయకులు, కార్యకర్తలు, జగన్ అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ జగన్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైయస్సార్పి సీనియర్ నాయకులు ఎస్ కే మౌలాలి మాట్లాడుతూ ఒకటే జీవితం, ఒక్కటే రాజకీయ పార్టీ, ఒక్కడే నాయకుడు, జగన్ అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏపీ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పథకాలల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్పి విజయం తథ్యమని, ఏపీలో జగన్ మళ్ళీ సీఎం కావడం ఖాయమన్నారు. తెలుగు ప్రజల ఆప్త బంధువుగా, విద్య, వైద్యం, పోర్టులను నిర్మించి అభివృద్ధికి బాటలు వేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపారన్నారు. రానున్న రోజులలో వైఎస్ఆర్పి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ అభిమానులు బీపీ నాయక్, గంగుల గోపీ యాదవ్, గోపీనాథ్, తరుణ్, చిట్టాజి శ్రీనివాస్, జగనన్న అభిమానులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పాలకులకు ఆర్థిక శుభాకాంక్షలు అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి

## – జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాడి ఇజ్రాయిల్...

**తిరుమలయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజల ఆశిస్తూ గెలుపొందిన నూతన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడు ఇజ్రాయిల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం కృషి ఫలితంగానే తిరుమలయపాలెం మండలంలో కాంగ్రెస్ అనుకూల ఫలితాలు వచ్చే అని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన పెంచుకొని ప్రతి అడుగుడి లబ్ధి చేకూరాలని సాగించాలని, గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యల ప్రధానంగా తీసుకొని పరిష్కార దిశగా పయనించాలని సూచించారు. గ్రామపంచాయతీ వ్యవస్థ కొత్త ఊపిరి పోసేలాగా పాలనలో పారదర్శక బాధ్యతను పెంచుతూ గ్రామాల రూపంలో మార్చే చరిత్రగా బాధ్యతలు నూతన పాలకులపై ఉందని మందాడి ఇజ్రాయిల్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామ పంచాయతీకి వెళ్లిన గాని నూతన సర్పంచుల రాక కోసం ఆయా గ్రామాలు ఎదురుచూస్తున్నాయి. ఎందుకంటే గత రెండున్నర సంవత్సరాల నుండి సర్పంచులు లేక సమస్యల వలయంలో గ్రామపంచాయతీలు చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాయి. నూతనప సర్పంచుల కోసం గ్రామాల్లో ప్రజా సమస్యలు ఎదురుచూస్తూనే ఉన్నాయి. ఎన్నికల సందర్భంగా ముగిసిన గ్రామం జీవితమాత్రం సమస్యల బారినే ఉంది.త్రాగులూరి వేషంలో నీటి ఎద్దడి పాడైపోయిన బోర్లు, డ్రైనేజీ మురుకు కాలువలు నిండిపోయిన ఆరోగ్య సమస్యలు, రోడ్లు గుంతలమయం వర్షం వస్తే నడవలేని పరిస్థితి, విధి దీపాలు రాత్రి వేళలో భయానక వాతావరణం, ఉపాధి హామీ పనులు పనులు లేక వలస బాట,పారిశుధ్యం చెత్తకుప్పలు దోమల బెడద, సామాజిక న్యాయం దళిత గిరిజన పేద వర్గాల సమాన ప్రాధాన్యం ఇప్పుడు నూతన సర్పంచులు వస్తే ఈ సమస్యలన్నీ అనతికారంలో తీరుతాయని ఎదురుచూపులు చూస్తున్నారు. నూతన సర్పంచులు మాటల్లో కాదు పనుల్లో పాలల్లో చూపాలని ఎదురుచూపులు చూస్తున్నారు.ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా గెలుపొందిన ప్రతి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు మరొకసారి ప్రత్యేక శుభాకాంక్షలు.

# నేడే సర్పంచులుగా గెలిచిన వ్యక్తుల ప్రమాణ స్వీకారోత్సవం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 21)నేడు సింగరేణి మండలంలోని 41 గ్రామ పంచాయతీల సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవానికి పంచాయతీల ప్రజలు అధికారులు హాజరై మమ్మల్ని ఆశీర్వదించవలసినదిగా మిమ్మల్ని కోరుకుంటున్నాము.మన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదాలతో నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికై సోమవారం నాడు పదవి ప్రమాణ స్వీకరణ కార్యక్రమం మన గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జరుగున.కావున మీ అందరూ ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేస్తారని ఆశిస్తు అందర్నీ హృదయపూర్వకంగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తా ఉన్నాము గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని మీ ముందు ప్రమాణం చేస్తామని మీరందరూ హాజరుకావాలని కోరుకుంటున్న సర్పంచ్లుగా గెలిచిన వారి యొక్క ఆహ్వానం.

# ద్వారకాతిరుమలకు పాదయాత్ర సర్పంచ్ రమేష్

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



లింగపాలెం గ్రామానికి చెందిన యర్రా రమేష్ సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామం సుభిక్షంగా ఉండాలంటూ, గ్రామ ప్రజల క్షేమం కోరుతూ, తనపై నమ్మకముంచి గెలిపించిన ప్రతి కుటుంబం క్షేమం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ లోని ద్వారకాతిరుమల (చిన్న తిరుపతి) కి కుటుంబ సభ్యులతో పాటు, మరికొందరు గ్రామస్తులు కలిసి కాలినడకన మొక్కు చెల్లించుకునేందుకు శనివారం రాత్రి బయలుదేరి వెళ్లారు. ఆదివారం మొక్కు చెల్లించుకుని తిరిగి ప్రయాణమైనట్లు సర్పంచ్ యర్రా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నెకకు సహకరించిన ప్రతి ఓటరుకు ప్రతి కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఎన్నికలోను విజయ బావుటా ఎగురవేసేలాగా కెసిఆర్, కేటీఆర్ బాగుండాలని కోరుతూ మొక్కు చెల్లించుకోవడం జరిగిందని తెలిపారు

# కార్పోరేటర్ కమర్తపు మురళీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం మరియు ఆర్థిక సహాయం

## –తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు , 24వ డివిజన్ కార్పోరేటర్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





24వ డివిజన్ కార్పొరేటర్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు . అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వరాల రాజేష్ కి వైద్య ఖర్చుల నిమిత్తం డా౹౹ఎకూరపాటి ప్రదీప్ అన్న ద్వారా 24వ డివిజన్ కమర్తపు మురళీ ముఖ్య అనుచరుడు షేక్ గౌస్ రూ 5000/– ఆర్థిక సాహాయం అందజేయడం జరిగింది . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కుసుమ వెంకటేశ్వర్లు , కమర్తపు శ్రీధర్ , డివిజన్ నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , రేఖా లక్ష్మణ్ , షేక్ లాల్ మహిళా నాయకురాలు రేఖ భార్గవి , మరికంటి అనూష , ఖమ్మం పట్టణ పద్మశాలి పెద్దలు చిలకమర్రి శ్రీనివాస్ బాబు , బండారు శ్రీను , పెండాం జనార్ధన్ , పులిపాటి సంపత్ , చెన్న నరేష్ , చందా వీరభద్రం , పెంటి వెంకటేశ్వర్లు , పంతంగి ఆశోక్ , గుర్రం కవి తదితరులు పాల్గొన్నారు .

# ఆయన మాటే వేదవాక్కా


**వైరాసూర్య ఆర్సి**



15 సంవత్సరాలుగా క్రమశిక్షణ కలిగిన నీతి నిజాయితీతో తన చిన్నతనం నుంచి రాజకీయాల్లో తనదైన శైలిలో దళిత బిడ్డ అయిన ముత్తారపు డేవిడ్ ఆ గ్రామంలో దళిత నాయకుడైన ఎవరు పేరు చెబితే వారు గెలుస్తున్నారు దళిత నాయకుడు మంత్రి యంగ్ డైనమిక్ లీడర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి అనుచరులు కావటం ఈ దళిత నాయకుడికి ఎంతో గర్వకారణం దళిత నాయకుడు ముత్తారం డేవిడ్ ఆ గ్రామంలో 15 సంవత్సరాల నుండి ఇతను ఏ కులంలో అయిన ఎంపీటీసీ సర్పంచ్ అతను ఎవరు పేరు చెబితే వాళ్లు గెలుస్తారు ఇతను చిన్ననాటి నుంచి రాజకీయాల్లో తనదైన శైలిలో పనిచేస్తారు ఆ గ్రామంలో ఎవరి నోట విన్న దళిత నాయకుడి పేరు చెబుతున్నారు అతనే ముత్తారపు.డేవిడ్

# పంటలు నష్ట పోయానని మనస్థాపనతో రైతు ఆత్మహత్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 21)2025 సంవత్సరంలో సంవత్సరం అకాల వర్షాలతో పంటలు నష్టపోయి పెట్టుబడికి తెచ్చిన అప్పులు పెరిగిపోయాయనే మనస్థాపనతో రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండలం భల్లునగర్ తండాలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.భల్లునగర్ నగర్ తండా చెందిన రైతు గుగులోతు నంద్యా(54) గతేడాది మిర్చి తెగుళ్లతో దిగుబడి రాక అప్పులు మిగిల్చింది.ఈ ఏడాది అయినా పంటలు పండి అప్పులు తీరతాయని ఆశపడితే,ఈ ఏడాది వేసిన పత్తి,మిర్చి ఆకాల వర్షాలతో దెబ్బతిని పోయాయి.దీంతో మనస్థాపానికి గురైన రైతు నందియా శుక్రవారం పురుగుల మందు సేవించాడు.దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి ఆదివారం మృతిచెందాడు.

# వై యస్ ఆర్ సిపి.అధినేత జగన్ జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఏపీ మాజీ సీఎం,వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండలం లో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో జగన్ అభిమాన సంఘం జిల్లా నాయకులు తిరువాయిపాటి వెంకటేశ్వర్లు,చిదుముల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పట్టణం లో బాణాసంచాలు కాల్చి..స్వీట్లు పంపిణీ చేశారు. అల్పహారం ను పంపిణీ చేశారు.జై జగన్ నినాదాలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సైదులు. కిషోర్,శ్రీను,ఆజయ్ తదితరులు పాల్గొన్నారు. నాచేపల్లి కి చెందిన వీరాభిమాని కాకామాను మల్లిఖార్జున్రావు ఆధ్వర్యంలో హస్పిటల్ లో రోగులకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలపంగు బాబురావు ఉన్నారు. మండల ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ దివ్యాంగుల జేఏసీ అధ్యక్షుడు పసుపులేటి వెంకటచలమయ్య ఘనంగా నిర్వహించారు. మంరాజ్ పల్లి లో తోళ్ళ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి కి కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తోళ్ల శ్రీను,పల్లెపొంగు నాగరాజు గాంధీ సాయి నరేష్,ఉపేందర్,ప్రవీణ్, ప్రదీప్,వెంకటేష్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన జక్కులూరి శ్యామ్ (30)అనే యువకుడు ఆదివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు.వివాహం కావటం లేదని...మనస్థాపంతో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు తండ్రి రాములు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్డమ్ ను నిర్వహించారు.

# ఎర్రజెండా పేదలకు అండగా ఉంటుంది

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–** ఈనెల 26వ తారీఖున సిపిఐ పార్టీ 101వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వాడవాడల నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో మణుగూరు మండల పట్టణ కార్యవర్గ సమావేశం వేల్పుల నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో సరెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా 101 వ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 26న ఘనంగా నిర్వహించుకోవాలని దీనికి మండలంలో పట్టణంలో అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీల దిమ్మెలకు రంగులు వేసుకొని ,జెండాలను ఎగురవేయాలని వారు పిలుపునిచ్చారు.సిపిఐ పార్టీ 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఉద్యమాలు నిర్మించి పేద ప్రజల హక్కుల సాధనకై అలుపెరగని పోరాటాలు కొనసాగించిందని అధికారంలో ఉన్న లేకున్నా నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాటం నిర్వహించి పీడిత ప్రజల కోసం కార్మిక వర్గాల కోసం అణగారిన ప్రజల కోసం నిత్యం పోరాటాలు కొనసాగిస్తూ వారికి అండగా నిలుస్తూ ఎన్నో పోరాటాలు కొనసాగించిన సిపిఐ పార్టీని ప్రజలు వారి గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారని వారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ఎర్రజెండా పేదలకు అండగా నిలుస్తుందన్నారు. మణుగూరు మండలంలో అభివృద్ధిలో సిపిఐ పార్టీ ఎనలేని కృషి చేసిందని ప్రతి గ్రామంలో సిపిఐ అభివృద్ధి కనబడుతుందని వారన్నారు. డిసెంబర్ 26న జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరూ పండుగ దినంగా జరుపుకోవాలని కోరారు.సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు జనవరి 18కి వాయిదా వేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, జంగం మోహన్ రావు, ఆర్ లక్ష్మీనారాయణ, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ ,జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఏఐటియుసి మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క కొడిమెల సుజాత, కార్యవర్గ సభ్యులు వజ్జా వెంకటేశ్వర్లు, మంద కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దివాలా తీయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



## టీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

## బిఎమ్ఎస్ నేతల మండిపాటు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణలో ఏ ప్రభుత్వం వచ్చినా సింగరేణి దివాలా తీయించే పద్ధతిలో వెళు తున్నారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్తగూడెం ఓసి లో నిర్వహించిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి మాట్లాడారు.మణుగూరు పీకే ఓసి ఎక్స్ టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలనీ,జెన్కో పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.సింగరేణి కాలరీస్ సంస్థను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మణుగూరు ఏరియాలోని పీకే ఓసి%–%2 డీప్ సైడ్ (ఎక్స్ టెన్షన్) బొగ్గు బ్లాక్ విషయంలోసింగరేణిని పక్కన పెట్టి జెన్కోను ముందుపెట్టి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సింగరేణి మనుగడపైనే జరిగిన ప్రత్యక్ష దాడిగా బీఎంఎస్ అభివర్ణిస్తోందనీ అన్నారు.గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి జరిగిన నష్టాన్న కార్మికులు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రజలంతా చూశారు. అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో కూడా అమలు చేయాలనే ప్రయత్నం కార్మికుల ఉపాధిని, సంస్థ భవిష్యత్తును, రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెట్టడమేనని బీఎంఎస్ స్పష్టం చేస్తోందనీ అన్నారు.మూడు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో,"సింగరేణి బొగ్గు బ్లాక్ వేలాల్లో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది"అని హెచ్చరించారు. అలాగే, గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలంపాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటల్లో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారనీ అదే సమయంలో, ఏఐటీసీ గుర్తింపు సంఘం, ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘం, సీఎం వై అధికారుల సంఘం మరియు సింగరేణి యాజమాన్యం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కూడా, వేలం పాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి లాభసాటిగా కొనసాగుతుందని తేల్చి చెప్పార నీ పేర్కొన్నారు.ఇంత స్పష్టమైన ప్రకటనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ, ఇప్పుడు మళ్లీ సింగరేణిని పక్కన పెట్టి జెన్కో ద్వారా ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాక్ అప్పగించాలనే నిర్ణయం తీసుకోవడం ద్వంద్వ వైఖరికి పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు.సింగరేణి పరిరక్షణ పేరుతో ఏఐటీసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు ఇప్పుడు "ఐక్య పోరాటాలు" అంటూ కొత్త నాటకాలకు తెరలేపడం కార్మికులను మోసం చేయడమేనని బీఎంఎస్ ఆరోపించింది. ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మెడలు వంచి బొగ్గు గనులు సాధిస్తామని ప్రగల్భాలు పలికిన ఈ సంఘాలు, అధికారం చేజిక్కిన తర్వాత అధికార పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల నమ్మకాన్ని తాకట్టు పెడుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని కోల్ బెల్ట్ ప్రాంతాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీపీఐ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, సింగరేణికి న్యాయం చేయడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంద నీ, రాష్ట్ర ప్రభుత్వం నిజంగా తలుచుకుంటే, బొగ్గు గనుల వేలంపాటల్లో పాల్గొని సింగరేణికి రావాల్సిన ప్రతి బొగ్గు బ్లాక్‌ను సాధించగల శక్తి ఉందన్న విషయం కార్మికులు గమనించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మణుగూరు పీకే ఓసి ఎక్స్ టెన్షన్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే వేలంపాట ద్వారా కేటాయించేందుకు వెంటనే అనుమతి మంజూరు చేయాలనీ, జెన్కో వేలంపాటల్లో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలనీ,జెన్కో పేరుతో ప్రైవేటీకరణకు దారితీసే అన్ని నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలనీ,సింగరేణి మనుగడపై రాజీ పడితే, కార్మికుల నుంచి తీవ్ర ఉద్యమాలు తప్పవ నీ అన్నారు.ఇప్పటి కే ఇల్లందు ఏరియాలో నాశనం చేశారని, మళ్లి ఇప్పుడు మణుగూరు మీద పడ్డారని, సింగరేణి సంస్థను నాశనం చేసే ఏ ప్రయత్నాన్నైనా బీఎంఎస్ సహించదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయిని సైదులు ఏరియా ఉపాధ్యక్షులు, కార్యదర్శి లీలా కృష్ణ,పిట్ సెక్రటరీ దశరథం, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ప్రదీప్ , నాగేశ్వర్రావు, రవికుమార్ సాయవేణి సతీష్, పాక కృష్ణ, కందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ వార్డు సభ్యులకు సన్మానం



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరు మండలం సమితిసింగారం గ్రామపంచాయతీ 2వార్డులు, గుట్ట మల్లారం1 వార్డు మరియు కూనవరం పంచాయతీ 2 వార్డు మెంబర్లు మొత్తం 5 వార్డు మెంబర్ లను ఆదివారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో వారిని మండల పట్టణ పార్టీ ఆధ్వర్యంలో శాలువలు కప్పి సత్కరించారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని గెలిచినటువంటి వార్డు మెంబర్లు గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని గ్రామస్తులతో మమేకమై ముందుకు సాగాలని మీకు ఎల్లవేళలా పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలని వారికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం నుండి గెలుపొందిన వార్డు మెంబర్లు వజ్జ వెంకటేశ్వర్లు ,వేర్పుల నరేష్, కట్టు మల్లారం నుండి గెలుపొందిన దేవర బోయిన మౌనిక,కూనవరం నుండి గెలుపొందిన లోకేశ్వరరావు, పాయం పద్మలను నాయకులు సన్మానించారు.కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి,జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ,మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, పులిగిల్ల రమేష్, కార్యవర్గ సభ్యులు మంద కోటేశ్వరరావు, పాయం శీను, గారబోయిన నరేష్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహాన్ని పూలమాలవేసి అనంతరం కేక్ కట్ చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు జగన్ అభిమానులు పాల్వంచలో మోటార్ సైకిల్ భారీ ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా స్థానిక పాండురంగపురంలో భారీ ర్యాలీ చేసి కేక్ కట్ చేశారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ అందజేశారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, నవ్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి టపాసుల పేల్చారు. ఈ కార్యక్రమంలో జగనన్న అభిమానులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల హక్కులపై బీజేపీ దాడి

### ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ పేరు మార్పు అంగీకరించం

### పథకాల పేర్లు మార్చితే ప్రజల ఆకలి తీరదు..

### డా.మన్మోహన్ సింగ్ గారి సంక్షేమ పథకాన్ని కించపరిచే ప్రయత్నం

### కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రంలో ఘన నిరసన..




**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) :** బిజెపి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ) పేరు మార్పును తాము అంగీకరించమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం దమ్మపేట మండల హెడ్ క్వార్టర్ నందు ఏఐసీసీ, టిపిసిసి, డిసిసిల పిలుపుమేరకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ పథకం రద్దు చేస్తూ పేరు మార్చి వి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి. అనే పేరుతో నామకరణం చేసి కొత్త బిల్లును ప్రవేశపెట్టి పార్లమెంట్లో ఆమోదించడంపై వ్యతిరేకిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ మాట్లాడుతూ కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించిన ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. సంక్షేమ పథకం పేరును రాజకీయ స్వార్థం కోసం మార్చడంపై బిజెపి కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహించి నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. జాతిపిత ఆయన మహాత్మా గాంధీ పేరు తొలగింపు అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేయడం, దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సంక్షేమ పథకాన్ని కించపరిచే ప్రయత్నం చేయడంపై అది ప్రజా వ్యతిరేక చర్య అని ఖండించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ప్రజలను మభ్యపెడుతూ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె ధించాలని సూచించారు. ప్రజల హక్కులు, సంక్షేమ పథకాలను కాపాడేందుకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మహిళలు యువకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు...

# పేదల కలను సాకారం చేసింది కాంగ్రెస్ పార్టీ

### ఇందిరమ్మ ఇండ్లతో గ్రామాల రూపుమారింది:సుమంత్



**జూలూరుపాడు,సూర్య మేజర్ (న్యూస్)** మండలంలోని గుండెపుడి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి సుమంత్ పాల్గొన్నారు.గుండెపుడి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు లావుడియా రవి ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమంలో సుమంత్,నూతనంగా ఎన్నికైన సర్పంచ్ భూక్యా అరుణ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.అనంతరం సుమంత్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ సాకారం చేసిందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని, గ్రామాలు పట్టణాలను తలపిస్తున్నాయని సుమంత్ పేర్కొన్నారు.ఇంటి నిర్మాణానికి విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుందని సుమంత్ అన్నారు.గ్రామానికి అధిక సంఖ్యలో ఇండ్లను మంజూరు చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాళ్లూరి వెంకటేశ్వరావు,కొమ్మినేని కృష్ణమూర్తి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్,యండపల్లి చిట్టిబాబు,గోగుల వెంకటేశ్వర్లు,మద్దిబోయిన నాగరాజు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య,జవ్వాది వీరయ్య,చిలుకూరి శ్రీను,గాదె సురేష్,పొనుగుపాటి సుధీర్,గరిక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పథకాన్ని రద్దు చేసే కుట్రలను తిప్పి కొట్టాలి

### మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో బడుగు, బలహీన, పేద, దళిత, అణగారిన, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. 100 ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలను తిప్పి కొట్టాలని లక్ష్మీదేవి పల్లి మండల కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. 100 రోజుల ఉపాధిహామీ పథకంని నిర్వీర్యం చేసే కుట్రలకు వ్యతిరేఖంగా మహాత్మ గాంధీ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2005 సంలో నాటి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో బడుగు, బలహీన, పేద, దళిత, అణగారిన, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. 100 ఉపాధి హామీ పథకం రూపకల్పన చేశారన్నారు . నాటి నుండి నేటి వరకు పథకం పేదలకు ఆసరాగా ఉండగా, నేటి మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసి పేదల నడ్డివిరిచి ఆదానిలకు, అంబాణీలకు, టాటా, బిర్లాలకు మేలు చేయాలని ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. ఈ పథకాన్ని రద్దుచేసే కుట్రలను పన్నుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిదేవిపల్లి, భావోజీతండ, సంజయ్ నగర్, సాటివారిగూడెంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు తాటి అనిత, తాటి బాలకృష్ణ, అజ్మీర లైలా, వంకుడొత్ హాతీరం, వజ్జ భాస్కర్ లను ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణె%శీ% శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.గౌస్ పాషా, ఎండీ.అఫ్సర్ ఖాన్, వజ్జ చందు, బాణోత్ రమేష్, వంకుడొత్ హెమ్లు, తేజవత్ రమేష్, హు బాలకిషన్, జర్పుల హరిచంద్, భీముడు, మోహన్, ప్రేమ్ కుమార్, వంకుడొత్ నరేష్, సాయికుమార్, జర్పుల తారచాంద్, సీపీఐ నాయకులు జర్పుల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం ఎంజిఎన్ఆర్ఇజిఏ పేరును మార్చే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఆదివారం టేకులపల్లి బోడు సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి మండల అధ్యక్షులు దేవ నాయక్ లు మాట్లాడారు. పేదలు, కూలీలు, గ్రామీణ ప్రజల జీవనాధారమైన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని అన్నారు.గ్రామీణ ఉపాధి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, ఈది గణేష్, తాజా మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** టేకులపల్లి మండల కేంద్రంలోనీ బోడు రోడ్డు సెంటర్లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భుక్యా బాలాజీ, అంతోటి రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బోడ్ రోడ్ సెంటర్లో వృద్ధులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. అంతోటి రాకేష్, అజయ్, బోడ నాగి, కాలే అభినయ్, బానోత్ రామస్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం






### జిల్లా వ్యాప్తంగా 7233 కేసులు పరిష్కారం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

### జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలు ఏర్పాటు

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 7233 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగ కక్షిదారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టులో 11 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సారి జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు. వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకున్న కక్షిదారులకు ఆవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గం అని.. చిన్న తగాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు.రాజీ మార్గమే రాజమార్గమని కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుంద న్నారు. కక్షిదారులకు పులిహోర మంచినీటి సదుపాయమును ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కె. కిరణ్ కుమార్ మెజిస్ట్రేట్ లు సుచరిత, రవికుమార్, వినయ్ కుమార్,ఎం.రాజమల్లు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్ రావు ఆర్. రామారావు, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు కక్షిదారులు పాల్గొన్నారు.

# సుశీలమ్మకి నివాళులర్పించిన నాగాసీతారాములు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని బర్మాక్యాంపు లో పూర్ణ బుక్ షాప్, పూర్ణ మొబైల్స్ అధినేత తల్లయెల్లండి.పూర్ణ మాతృమూర్తి సుశీలమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. కార్తీకమాసం సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, పాలకమండలి సభ్యులు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు పర్యవేక్షించారు.

# స్మశాన వాటికలను జర పట్టించుకోండి





మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీటర్ మునిగడప

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటిక రహదారిని శుభ్రపరచాలని, స్మశాన వాటికలో చేతిపంపు, మినీ బోరును రిపేర్ చేసి స్మశాన వాటిక కొచ్చే వారికి అందుబాటులో ఉంచాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక స్మశాన వాటిక లో జరుగుతున్న అంతిమ సంస్కారానికి వెళ్లిన మునిగడప వెంకటేశ్వర్లు ప్రాంతాలను పరిశీలించి, అక్కడ ప్రజలు చర్చించుకుంటున్న విషయాలను గమనించి ఈ సమస్యల గురించి మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గోదమవాగు బ్రిడ్జి పక్క నండి పోయే దారికి ఇరువైపులా ఒకవైపు మలవిసర్జన, మరొకవైపు చెత్తాచెదారం, చాపల, కోళ్ల వ్యర్థాలను పడేయడం వల్ల ముక్కులకు గుడ్డలు కట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి దాపరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శానిటేషన్ వారి నిర్లక్ష్యం కారణంగా పాలకులు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.తక్షణమే శానిటేషన్ అధికారులు స్పందించి స్మశాన వాటిక రహదారులు శుభ్రపరచలని, అంతిమ సంస్కారానికి వచ్చే వారికి అక్కడ నీటి వసతి కల్పించాలని శానిటేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# సిపిఎస్‌ని రద్దు చేసే వరకు పోరాటం

### టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ....




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము)ను రద్దు చేస్తామని మాట ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్( కొత్త పెన్షన్ విధానాన్ని)ను వెంటనే రద్దు చేయాలని లేకపోతే సిపిఎస్ రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని దీని కొరకు వెంటనే కార్య చర్ల ప్రకటిస్తామని టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎం ఓ పి ఎస్ జాతీయ కార్యదర్శి స్థిత ప్రజ్ఞ డిమాండ్ చేశారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఆదివారం టీఎస్ సిపిఎస్ ఈ యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు స్థిత ప్రజ్ఞ కల్వల శ్రీకాంత్ లు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలో 2.5 లక్షల మంది ఉద్యోగుల పాలిట శాపంగా మారిన కొత్త పెన్షన్ విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### మేమెంత-మాకంత

ప్రభుత్వం ప్రతినెల ఉద్యోగుల బకాయిల కొరకు రూ 700 కోట్లను విడుదల చేస్తున్నప్పటికీ సిపిఎస్ ఉద్యోగుల డి ఏ ఏరియర్స్ ని ఒక రూపాయి కూడా చెల్లించలేదని,60 శాతం మంది ఉన్న సిపిఎస్ ఉద్యోగుల ఏరియర్స్ నీ ప్రతినెల వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు

### సభ్యత్వంతో పాటు మూడు లక్షల ప్రమాద బీమా

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్ మాట్లాడుతూ టి ఎస్ సి పి ఎస్ ఈ యు సభ్యత్వంతో మూడు లక్షల ప్రమాద భీమా ను అందిస్తున్నట్లు, సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ టీఎస్ సీపీఎస్ఈ యు సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు.

### భద్రాద్రి జిల్లా కార్యవర్గ విస్తరణ

ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా నాగునాయక్ ని నియమించారు. భద్రాద్రి జిల్లా కార్యవర్గ విస్తరణ లో భాగంగా నూతనంగా రామకృష్ణ, ప్రభాకర్ రమణ, శ్రీనివాస్, నారాయణ, దేవేందర్ బాలరాజు ,పూనం రమేష్ జోగారావు, బిక్షం గోపి రవీంద్ర, శ్రీనివాసరావు లతో పాటు జేఎల్ జ్యుడిషేరి డిపార్ట్మెంట్ ప్రతినిధులను జిల్లా కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. మహిళా కమిటీ మెంబర్స్ గా మంజుశ్రీ, కవిత, ప్రశాంతి లను నియమించారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ సి పి ఎస్ ఈ యు భద్రాద్రి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుక్కాని శ్రీనివాస రెడ్డి రాజశేఖర్ ల తోపాటు జిల్లా రాష్ట్ర ఐటీ సెల్ కార్యదర్శి గోరంట్ల సురేష్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ బట్టు శ్రీను రఘురామ బండి వెంకటేశ్వర్లు మజార్ అహ్మద్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# సింగరేణి సంస్థకు ఎనలేని సేవలందించిన బలరాం





### సింగరేణియుల హృదయపూర్వక అభినందనలు

### ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీ అభివృద్ధికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎన్. బలరాం 2017 డిసెంబర్ నుండి 2025 వరకు సుమారు ఏడు సంవత్సరాల పాటు డిప్యూటేషన్ పైననే ఎనలేని సేవలందించారని బి ఎం ఎస్ అనుబంధ ఏ బి కే ఎం ఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ పేర్కొన్నారు. సింగరేణిలో డైరెక్టర్ (ఫైనాన్స్)గా బాధ్యతలను ప్రారంభించి, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్), డైరెక్టర్ (ఆపరేషన్స్) వంటి కీలక బాధ్యతలను ఏకకాలంలో సమర్థంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం సీఎండీగా సంస్థను అపూర్వంగా నడిపించారని కొనియాడారు.పేద కుటుంబ నేపథ్యం నుంచి ఐఆర్ఎస్ స్థాయికి ఎదిగిన ఆయన, సింగరేణిలో కార్మిక కేంద్రిత పరిపాలనకు దిశానిర్దేశం చేశారన్నారు. కార్మికుల శాలరీ అకౌంట్లకు అనుసంధానంగా రూ.1 కోటి ప్రమాద బీమా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా వంటి పథకాలతో కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు.ఈ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని, కోవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా కార్మికులు, వారి కుటుంబాల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. రోజుకు 15%-%18 గంటల పాటు పనిచేస్తూ, అర్ధరాత్రి వేళల్లోనూ కార్మికుల సమస్యలను పరిష్కరించిన ప్రజా హిత పరిపాలకుడిగా కార్మికుల హృదయాల్లో స్థానం సంపాదించారన్నారు. కార్మికులతో కలిసి అల్పాహారం చేయడం, గనుల్లో ప్రత్యక్షంగా పర్యటించడం ద్వారా సీఎండీ హోదాను కార్మికులకు మరింత చేరువ చేశారని పేర్కొన్నారు.బొగ్గుతో పాటు విద్యుత్ ఉత్పత్తి, సోలార్ ఎనర్జీ, కీలక ఖనిజాల అన్వేషణ వంటి రంగాల్లో సింగరేణిని విస్తరింప చేశారన్నారు. ఒడిశాలో నైనీ గనిలో ఉత్పత్తి ప్రారంభం, రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సోలార్ ఒప్పందం, కర్ణాటకలో బంగారం%-%రాగి అన్వేషణ లైసెన్సులు వంటి కీలక విజయాలు సాధించారని వివరించారు. సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటుకు బలమైన పునాది వేశారని తెలిపారు.ఆయన పరిపాలనలో సింగరేణి టర్నోవర్ రూ.37వేల కోట్లు, స్థూల లాభం రూ.8,456 కోట్లు, నికర విలువ రూ.24,100 కోట్లు చేరి చరిత్రలోనే అత్యుత్తమ లాభాలను నమోదు చేసిందని వివరించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేలాది మొక్కలను నాటి ప్రకృతి ప్రేమికుడిగా ఆదర్శంగా నిలిచారన్నారు.సింగరేణి స్కూళ్లలో సీబీఎస్ఈ బోధన, ఆసుపత్రుల ఆధునికీకరణ వంటి చర్యలతో సంస్థకు కొత్త గుర్తింపునిచ్చారన్నారు. సింగరేణి నుంచి వీడ్కోలు సందర్భంగా, కార్మికులు, అధికారులు, కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులందరికీ ఆప్తుడిగా, వినయశీలుడిగా, చిరునవ్వుతో సమస్యలను పరిష్కరించే గొప్ప నాయకుడిగా గుర్తుండిపోయారని వివరించారు.కార్మిక సంక్షేమం, సంస్థాభివృద్ధి, పారదర్శక పరిపాలనకు ప్రతీకగా నిలిచిన ఎన్. బలరాం సింగరేణి చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాని, చీఫ్ ఆర్గనైజషన్ సెక్రటరీ టీ. ఎస్ పవన్ కుమార్, ఇల్లందు ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ ఆర్ జి 1 ఏరియా సెక్రటరీ సాయివేణి సతీష్, పాక కృష్ణ కందుల మహేష్, సెంట్రల్ వర్క్ షాప్ భీమన్న ఎం శ్రీనివాస్, పివికే ఫైవ్ ఫిట్ సెక్రటరీ బి నాగేశ్వరరావు సుధాకర్ ఠాగూర్, ఎ. మోహన్, నరేంద్రబాబు, ఆత్రేయ, ఐజాక్, మెయిన్ హాస్పిటల్ పిట్ సెక్రటరీ శ్రావన్ పాల్గొన్నారు.